
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 21, ఆగష్టు 2025 16 పేజీలు


2వ పేజీలో..

## దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- ప్రాజెక్టు అధికారులుప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది
- ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది
- 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగకు విడుదల

నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఆగస్టు 20

నాగార్జునసాగర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు

- వైట్నర్‌తో రికార్డులు మార్చిన వైనం
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితురాలు
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తహసిల్దార్
- కొంతమంది టీం గా ఏర్పడి అవినీతికి తెరలేపిన వైనం
- కాసులు ఇస్తే రేషన్ కార్డు
- కమిషన్ ఇవ్వకుండా కళ్యాణ లక్ష్మి రాదు
- చిన్న పనికైనా చెయ్యి తడపాల్సిందే
- అవినీతి బాగోతం లో మధ్యవర్తులుగా జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు.....?
- తప్పును సిబ్బందిపై నెట్టి తప్పించుకునేందుకు అధికారులు ప్రయత్నం....?



2 లో..

# గరిడేపల్లి రెవెన్యూ కార్యాలయంలో.. అవినీతి లీల

## అధికారులు, సిబ్బంది చేతివాటం....?

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త : గరిడేపల్లి రెవెన్యూ కార్యాలయం అవినీతి కార్యాలయానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఇక్కడ ఏ పనైనా కాసులు ఇస్తే తప్ప పనులు జరిగే పరిస్థితి లేకుండా పోయింది. కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు కేటాయించి వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఇక్కడ సామాన్యుడికి పని కాదు..... అదే పని జిరాక్స్ సెంటర్ నిర్వాహకుల ద్వారా వెంటనే అవుతుంది.... ఎవరైనా బాధితులు రెవెన్యూ కార్యాలయానికి వస్తే చెప్పులు అరిగేలా తిరగాల్సిందే.

పని కోసం వచ్చిన వారికి అర్థం కాక కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉంటున్నారు.... అప్పుడు ఒక వ్యక్తి సమాచారాన్ని అందిస్తాడు.... జిరాక్స్ సెంటర్ల వద్దకు వెళ్లి చెప్పు నీ పని అవుతుంది అని సమాచారం ఇస్తాడు.... అతడు జిరాక్స్ సెంటర్ నిర్వాహకుల వద్దకు వెళ్లి పని చెప్పడంతో ఇక ఫైల్ వెంటవెంటనే అక్కడినుంచి కదులుతుంది.... వచ్చిన పనిని బట్టి వారే రేటు నిర్ణయిస్తారు... డబ్బులు చెల్లిస్తే వెంటనే పని జరిగిపోతుంది...... ఇది గరిడేపల్లి రెవిన్యూ కార్యాలయంలో ప్రస్తుతం జరుగుతున్న అవినీతి తంతు..... ఈ అవినీతి బాగోతంపై మండల

- సమస్యలు పరిష్కరించాలని ఈనెల 23న మహాధర్నా
- అమలకు నోచని హామీలంటూ ఆవేదన
- సెప్టెంబర్ 1న ఉద్యోగుల ఆత్మగౌరవ సభ
- సెప్టెంబర్ 8 నుంచి బస్సు యాత్రలు
- అక్టోబర్ 12న టీజీ ఈ జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్
- హామీలు అమలు చేసేంతవరకు ఆందోళన


2 లో..

# ఉపాధ్యాయ సంఘాల పోరుబాట

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఒకవైపు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మరోవైపు ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వంపై పోరు సాగించేందుకు సమాయత్తమవుతున్నాయి. ఈ మేరకు కార్యాచరణ రూపొందించాయి. 20 మాసాలుగా సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం చర్చలు జరుపుతూ వాయిదా వేస్తున్నారు తప్ప ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో ఆందోళనకు

## ఏసీబీ వలలో అటవీ శాఖ అధికారి


16వ పేజీలో..



కోదాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త: ఒక రైతు నుండి లంచం తీసుకుంటూ అటవీ శాఖ అధికారి ఏసీబీకి చిక్కిన సంఘటన పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారి జగదీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న అనంతుల వెంకన్న ఒక చెట్ల వ్యాపారి నుండి రూ 20,000 లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అరెస్ట్

బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త: నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గ ప్రసాద్ ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు.



రూ.60 వేల లంచం స్వీకరిస్తుండగా అరెస్ట్

2వ పేజీలో..

## గరిడేపల్లి రెవెన్యూ కార్యాలయంలో.. అవినీతి లీల

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.... రెవిన్యూ కార్యాలయంలో ఎవరైనా పని కోసం వస్తే జరుగుతున్న అవినీతి తతంగాన్ని చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.... ఇదేంటి ఇంత బహిరంగంగా పనికి ఈ రేటు అని చెప్పి వసూలు చేసి పని చేస్తున్నారు. ఇది ఎక్కడి అన్యాయం అంటూ సామాన్యులు పెదవి విరుస్తున్నారు. ఇది గత కొంతకాలంగా యదేచ్ఛగా మూడు పూవులు ఆరు కాయలుగా ఈ అవినీతి బాగోతం కొనసాగుతుంది..... ఇటీవల మండలంలోని గారకుంట తండా గ్రామానికి చెందిన రమావతు నాగమణి అనే మహిళ తనకు చెందిన భూమికి సంబంధించి పహనీల కోసం కార్యాలయానికి వెళ్ళింది. సంబంధిత పహానిలను పరిశీలించగా వేరే వ్యక్తిపై భూమి నమోదై ఉంది. దీంతో అనుమానం వచ్చి రికార్డులను పరిశీలించగా వైట్నర్ ఉపయోగించి రికార్డులను తారుమారు చేసినట్లుగా గుర్తించింది. 2024 సంవత్సరంలో తీసిన పహానిలో తన పేరు ఉండగా, 2025 సంవత్సరంలో తీసిన పహానిలో తన పేరును వైట్నర్ తో తొలగించి శంకర్ అనే పేరు మీద ఉన్నట్లుగా నమోదు చేశారు. అంతేకాకుండా ఎటువంటి విచారణ లేకుండా ఆన్లైన్ కూడా చేశారు. ఈ విషయంపై రమావత్ నాగమణి రెవిన్యూ అధికారులను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు కొంతమంది అవినీతికి పాల్పడి తన పేరును తొలగించి శంకర అనే పేరుని నమోదు చేశారని రమావతు నాగమణి తెలిపారు. తన పేరు మీద ఉన్న భూమిని రికార్డులు ఎలా మారుస్తారని అధికారులని ప్రశ్నించటమే గాక ఈ విషయంపై ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు ఆమె ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. దీంతో జరిగిన సంఘటనపై మండల తహసిల్దార్ కార్యాలయంలో ట్యాంపరింగ్ జరిగిన విషయంపై విచారణ జరపాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గరిడేపల్లి రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ట్యాంపరింగ్ విషయంపై మంగళవారం వివిధ కార్యక్రమాల లో పాల్గొనేందుకు వచ్చిన కలెక్టర్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆరా తీసినట్లు తెలిసింది. ఈ విషయంపై ప్రత్యేక విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఇదే కాకుండా మండల రెవెన్యూ కార్యాలయంలో ఏ చిన్న పనికైనా చెయ్యి తడపాల్సి వస్తుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కార్యాలయంలో ముగ్గురు వ్యక్తులు ఒక టీం గా మారి అవినీతి తతంగాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఒక ఏడాది కాలంలోనే నలుగురు రికార్డ్ అసిస్టెంట్లుగా మారినట్లు సమాచారం. అధికారులు జరిగిన సంఘటన నుంచి బయట పడేందుకు తప్పును సిబ్బందిపై నెట్టి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. ఈ ట్యాంపరింగ్ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇక రేషన్ కార్డుల విషయంలో అన్ని అర్హతలు ఉన్న వారికి ఒక రేటు అనర్హులుగా ఉన్నవారికి మరో రేటు కేటాయించి వసూలు చేయడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నప్పటికీ ఆ కుటుంబానికి రేషన్ కార్డు ను కాసులు తీసుకుని కేటాయించడంతో పెద్ద ఎత్తున దుమారం లేచింది. విషయాన్ని గమనించిన సంబంధిత అధికారులు వెంటనే ఆ కుటుంబాల నుంచి రేషన్ కార్డును రద్దు చేశారు. మండలంలోని వెంకటరాంపురం, మర్రికుంట, కాచ వారి గూడెం, రాయినిగూడెం, పరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో ఇష్టానుసారంగా రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు సమాచారం. మండల కేంద్రమైన గరిడేపల్లి పాత గ్రామపంచాయతీ పరిధిలోని ఒక గ్రామంలో దాదాపు ప్రతి ఇంటికి ఒక రేషన్ కార్డు ఇచ్చినట్లు సమాచారం. అర్హత లేకున్నా పదివేల నుంచి 20 వేల రూపాయలు వరకు తీసుకుని రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఏదైనా ఒక పనికి సంబంధించిన విచారణకు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది వెళ్లాల్సింది ఉండగా వారి స్థానంలో కార్యాలయం ఎదుట నిర్వహించే జిరాక్స్ కేంద్రాల నిర్వాహకులు వెళ్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం అవుతుంది. కార్యాలయంలో గతంలో పక్క మండలం నుంచి బదిలీపై వచ్చిన వెంటనే రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన ఒక ఉద్యోగి కళ్యాణ లక్ష్మి పథకం అమలు కావాలంటే కాసులు ఇవ్వాల్సిందే అని బహిరంగంగానే వసూలు చేసినట్లు ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. సదర్ వ్యక్తి రికార్డ్ అసిస్టెంట్ గా ఉన్న సమయంలో మండలంలో ఏ గ్రామంలో వివాదాస్పద భూములు ఉన్నాయో, చిన్నచిన్న కమతాలు గా ఉన్న భూములు పట్టాలు కాకుండా ఉన్నాయో, వాటిని గుర్తించి సంబంధిత వ్యక్తుల వద్దకు వెళ్లి పట్టా చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసిన సంఘటనలు కూడా అనేక ఉన్నట్లు తెలిసింది. ఇలా ఒకటేమిటి కార్యాలయంలో ఏ పని కావాలన్నా ఈ టీంను కలవాల్సిందే, జిరాక్స్ నిర్వా హకుల ద్వారా కాసులు ఇవ్వాల్సిందే. కార్యాలయంలో ఒక అధికారి ఏ సెక్షన్ కు సంబంధం లేకుండా ఏ పనైనా తాను సొంతంగానే చేసుకుంటూ కాసులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. సదరు అధికారి గతంలో పనిచేసిన రెవిన్యూ కార్యాలయంలో ఒక అవినీతి విషయంలో ఉన్నతాధికారుల సహకారంతో బయటపడినట్లు సమాచారం. ఇటీవల కల్మలచెరువు రెవెన్యూ శివారులో భూమి ఉన్న ఒక రైతు ధరణి రాకముందు చనిపోయారు. దీంతో ధరణి కొత్త పాస్ పుస్తకం సదరు కుటుంబానికి రాలేదు. ఆ సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ల పొరపాట్లతో అట్టి భూమి ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు. కబ్జాలో ఉన్న సదరు రైతు కుటుంబం పాత పాస్ బుక్ తో పాటు గతంలో ఉన్న రెవిన్యూ రికార్డులు, పహనీలు ఉన్నప్పటికీ వారి కుటుంబ సభ్యుల పేరు మీద పట్టా పాస్ పుస్తకం ఇచ్చేందుకు కూడా కార్యాలయంలోని సిబ్బంది ఒకరు ఇబ్బంది పెడుతున్నట్లు తెలిసింది. సదరు రైతు కుటుంబానికి కాసులు ఇస్తేనే మీ పని అవుతుంది అని ఒక మధ్య వర్తి ద్వారా సమాచారం ఇవ్వడంతో సంబంధిత రైతు కుటుంబం కంగుతిని మా పొలం మా పేరు మీద పట్టా ఇచ్చేందుకు కూడా మీకు డబ్బులు ఇవ్వాలా అని ప్రశ్నించినట్లు సమాచారం. రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న ఈ విషయాలపై ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరిపై వేటుపడుతుందో అని అధికారులు తోపాటు సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులందరినీ వారం రోజుల్లో పూర్తిగా తొలగించాలని ఆదేశించినట్లు తెలిసింది.

**తహసిల్దార్ వివరణ :**

రెవిన్యూ రికార్డుల్లో ట్యాంపరింగ్ జరిగిన విషయంపై మండల తహసిల్దార్ బండ కవిత ప్రభాతవార్తతో మాట్లాడుతూ రికార్డులో రమావత్ నాగమణికి చెందిన భూమి విషయంలో ఆమె పేరు వైట్నర్ తో తొలగించిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈ విషయం కలెక్టర్ దృష్టిలో ఉందని విచారణ కొనసాగుతుందని తెలిపారు. రికార్డులు టాంపరింగ్ చేసిన విషయంపై గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో రేషన్ కార్డులు, ఇతర విషయాలలో డబ్బులు వసూలు చేస్తున్న విషయం తన దృష్టికి రాలేదని అటువంటిది ఏమీ లేదని ఆమె వివరించారు. ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లు రుజువు అయితే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరుబాట

**(మొదటి పేజీ తరువాయి..)**

దిగాల్సి వస్తుందని వారు అంటున్నారు. ప్రభుత్వము దిగివచ్చి సమస్యలు పరిష్కరించేంత వరకు పోరు కొనసాగిస్తామని అంటున్నారు. ఇప్పటికే మండల, జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోస్టర్ల ఆవిష్కరణ, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపటం తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 23న ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యు ఎస్ పి సి) హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి ఆందోళనకు కార్యాచరణ ప్రకటించింది. మహా ధర్నాకు సంబంధించి పోస్టర్లను విడుదల చేస్తున్నారు. ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో సమస్యల పరిష్కారానికి రెండు విడతలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. తొలి దశలో తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేసినట్లు రెండో దశలో జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి స్పందన కొరవడంతో మహాధర్నాకు దిగాల్సి వస్తుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఇంతకుముందు ఆందోళనల సందర్భంగా ఉపాధ్యాయులను ముందస్తుగా అరెస్టు కూడా చేశారు. ఈసారి మాత్రం పెద్ద ఎత్తున హైదరాబాదులో ఈనెల 23న మహాధర్న నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టి పి టి ఎఫ్, డిటిఎఫ్, బి టి ఎఫ్, టి టి ఏ, ఎస్సీ ఎస్టీ యూఎస్, టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నారు. జీవో 11, 12 ప్రకారము స్కూల్ అసిస్టెంట్లు తెలుగు, హిందీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు కామన్ సీనియార్టీతో పదోన్నతులు కల్పించాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని ఒకటి జులై 2023 నుండి అమలు చేయాలని, జీవో 25న సవరించి 40 మంది విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలలో తరగతికి ఒక టీచర్ కేటాయించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలకు రావలసిన శానిటేషన్ గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని, ఏజెంట్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, 5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి బిఈడి, డి ఈ డి కామన్ సీనియార్టీతో పదోన్నతులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఒక 23 న హైదరాబాదులో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మహాధర్నా నిర్వహించేందుకు సిద్ధమైంది. పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హైదరాబాద్ తరలి వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ఇది ఇలా ఉండగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం(టీజీ సీపీఎస్ ఈ యు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాదులో సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ నిర్వహించేందుకు నిర్ణయించారు. ఉద్యోగులు పదవి విరమణ అనంతరము ఆత్మ గౌరవంతో జీవించాలని కోరుతూ ఈ ఆత్మ గౌరవ సభ నిర్వహిస్తున్నారు. పాత పెన్షన్ ప్రకటనకై రాష్ట్రంలో రెండు లక్షలకు పైబడి ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అంటున్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏళ్ల తరబడి ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకోవాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి చాలెంజ్ గా మారింది. ఇది ఇలా ఉండగా 63 డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆందోళనకు కార్యాచరణ రూపొందించింది. సెప్టెంబర్ 1న పాత పెన్షన్ సాధన సదస్సు హైదరాబాదులో తెలుగు లలిత కళాతోరణం పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఆ తర్వాత పోరాట కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సెప్టెంబర్ 8 నుంచి 19 వరకు ఉద్యోగులను చైతన్యపరిచేందుకు బస్సు యాత్రలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటన ఉద్యోగుల చైతన్యం నిమిత్తం బస్సు యాత్ర నిర్వహణ. సెప్టెంబర్ 8న వరంగల్ జిల్లా, 9న కరీంనగర్ జిల్లా, 10 న ఆదిలాబాద్, 11న నిజామాబాద్, 12న సంగారెడ్డి మెదక్, 15న వికారాబాద్, రంగారెడ్డి, 16న మహబూబ్ నగర్, 17న నల్లగొండ, 18న ఖమ్మం, కొత్తగూడెం, సెప్టెంబర్ 19న మిగిలిన జిల్లాలలో బస్సు యాత్రలు నిర్వహించనున్నారు. బస్సు యాత్రలు పూర్తి చేసిన అనంతరం అక్టోబర్ 12న తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల సాధనకు నడుం బిగించనున్నట్లు ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నోటితో పలకరించి నొసటితో వెక్కిరిస్తున్నట్లుగా ఉందని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అంటున్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీచేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నారు. పి అర్ సి నివేదికను తెప్పించుకొని 51!! ఫిట్మెంటు అమలు చేయాలంటున్నారు. పలు కారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి జీవో 317 బాధితులకు న్యాయం చేయాలంటున్నారు. పదోన్నతులు కల్పించాలంటున్నారు. నూతనంగా ఏర్పడిన మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోదినంగా పాటిస్తూ నిరసన కార్యక్రమాలు జిల్లా కేంద్రాలలో జరిపేందుకు నిర్ణయించారు. అదేవిధంగా తెలంగాణ పిఆర్టియు ఆధ్వర్యంలో సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించేందుకు ఆ సంఘం నాయకులు నిర్ణయించారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెండింగ్ సమస్యలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించాల్సి ఉంది. కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న తరుణంలో ఈ సమస్యలు పరిష్కారం అవుతాయా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఈ క్రమంలోనే ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల పోరాట కమిటీలు ఆందోళనలకు తెర లేపాయి. ఇక ప్రభుత్వము ఏ మేరకు స్పందించనుందో వేచి చూడాలి.

## దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రాజెక్ట్ అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు,శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు బుధవారం సాయంత్రానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుండడంతో,ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు,ఈ సందర్భంగా దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు,మరియు మత్స్యకారులకు,హెచ్చరికలు జారీ చేశారు,ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో చేపల వేట చేస్తున్న మత్స్యకారులు,మరియు గ్రామస్తులు,స్థానిక ప్రజలు కృష్ణా నదిలో చేపల వేట,స్నానాలు చేయడం,వంటివి పూర్తిగా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు,ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో,ప్రాజెక్టు నీటిమట్టం గణనీయంగా పెరుగుతుంది ఈ నేపథ్యంలో,ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి సమాచారంనాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా నీరు వస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు 26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 4,85877, లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా ప్రాజెక్టు నుంచి దిగువకు,4,74,161లక్షల క్యూసెక్కుల నీరువిడుదలవుతుంది,ప్రాజెక్టు రేడియల్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా,4,28,834 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో,20 గేట్లు 13 అడుగులు,6 గేట్లు10 అడుగుల,మేర నీటి విడుదల కొనసాగుతుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం583.70, అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 293.6854,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,023,క్యూసెక్కులు,ఎడమ కాలువ ద్వారా 6,022,క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది, ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా28,582,క్యూసెక్కులు,ఎస్ఎల్బీసీద్వారా 2,400,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,ప్రాజెక్టు నుంచి పూర్తిగా దిగవ విడుదలయ్యే నీళ్లు 4,74161లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో అధికారులు,అప్రమత్తమై దిగువ ప్రాంతాల వారికి,హెచ్చరికలు జారీ చేశారు.

## నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అరెస్ట్

నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్ట్ యూనిట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ ను, ఒక ప్రైవేట్ వ్యక్తితో కలిసి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు అరెస్టు చేశారు. ఫిర్యాదు దారుడు నుండి రూ.60,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో ఇద్దరిని సీబీఐ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద ఫిర్యాదుదారుడు రెస్టారెంట్ నడుపుతున్నాడు. ఆయన వ్యాపారం నిరాటకంగా కొనసాగించాలంటే ఎలాంటి అడ్డంకులు రాకుండా చూడాలన్న షరతుపై ప్రాజెక్టు డైరెక్టర్ మొదట రూ.1 లక్ష లంచం డిమాండ్ చేశారు. చివరకు చర్చల అనంతరం రూ.60 వేలకే ఒప్పుకున్నాడు. ఆగస్టు 19 న ప్రత్యేకంగా ఉచ్చువేసి నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని హైదరాబాద్, వరంగల్, సదాశివపేట ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి అరెస్ట్ అయిన ఇద్దరినీ కోర్టు ముందు హాజరుపరిచారు.

# ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఆగస్టు 20 ప్రభాతవార్త తిప్పర్తి

నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యాన్ని శుభ్రపరచేందుకుగాను జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు,పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం శుభ్రపరిచే ఆటోమేటిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవిని ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఆటోమెటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రం పనితీరును పరిశీలించారు. వానకాలం సీజన్లో దాన్యం కొనుగోలు కేంద్రాల తో పాటు, మార్కెట్ యార్డులకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందున ఈ సీజన్ లో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు, పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు చేసేందుకు గాను ధాన్యం శుభ్రపరచే ఆటోమేటిక్ యంత్రాలు బాగా ఉపయోగపడుతున్నందున జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సౌకర్యాలు ఉన్న పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకుగాను తక్షణమే ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం శుభ్రపరిచే ఆటోమెటిక్ యంత్రం పనితీరును పరిశీలిస్తూ మూడు గంటల వరకు పనిచేస్తే ఖర్చయ్యే విద్యుత్తు, అలాగే సగం దినం, రోజు మొత్తం పని చేస్తే ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందో వివరాలు సమర్పించాలని కోరారు. సాధ్యమైనంతవరకు ఈ సీజన్ నుండే జిల్లా వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియాపై మాటా ్లడుతూ యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని ఎవరు ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేసుకోవద్దని, ముఖ్యంగా పెద్ద రైతులు యూరియా విషయంలో సహ కరించాలని, అందరికీ యూరియా అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా నిల్వలను నియం త్రిస్తూ అవసర మైన రైతులకు అవసరమున్నంత మేర పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఈ విషయంలో పూర్తిగా రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, అదే సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పెద్ద రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సహ కరించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, చింతకుంట్ల రవీందర్ రెడ్డి. ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# డాక్టర్లు తరచూ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 20:** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు వారి పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లను రెగ్యులర్ గా సందర్శించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదశించారు. బుధవారం హాలియా 30 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు పరిశీలించి, అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఛాంబర్ లో ఓపి, ఏఎన్ సి, మందులు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఆస్పత్రికి వస్తున్న తలసేమియా కేసులు, ప్రసవాలు, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. టైఫాయిడ్ కేసుల్లో ఎక్కువగా చిన్నపిల్లలు వస్తున్నారని, అందుకుగల కారణాలను ఆమె అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలోని వసతి గృహాలను, పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలని, సందర్శించే ముందు సంబంధిత వార్డెన్లకు తెలియజేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైతే చికిత్స అందించాలని ఆదేశించారు. హాలియా 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చివరిదశకు చేరుకుందని , అయితే ఆసుపత్రిలోపనిచేసేందుకు అవసరమైన డాక్టర్లు ఉండాల్సిన అవసరం ఉందని, ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా ఆసుపత్రుతుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృ నాయక్ ను ఆదేశించారు. అన్ని రకాల వైద్య నిపుణులు, స్టాఫ్ నర్స్, సిబ్బంది అందరూ ఉండే విధంగా ముందే చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ, తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో సుజాత, ఆర్ ఐ నవీన్, ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# బుద్ధ వనాన్ని కొనియాడిన హ్యూస్టన్ బౌద్ధాచార్యులు

కృష్ణాతీర బౌద్ధ వారసత్వాన్ని వివరించిన శివనాగిరెడ్డి



**నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఆగస్టు,20:** నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్టు ఒక అద్భుత బౌద్ధ వారసత్వ పర్యాటక స్థావరం అని, అక్కడి కట్టడాలు, శిల్పాలు ఆచార్య నాగార్జున స్ఫూర్తిని ఈ తరానికి తెలియ జేస్తున్నయని టెక్సాస్ రాష్ట్రం హ్యూస్టన్ నగరంలోని వియత్నాం బౌద్ధ విహార ప్రధానాచార్యులు థామ్ అన్నారు. బౌద్ధ పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుధవారం హ్యూస్టన్ లోని బుద్ధ విహారాన్ని, మూడంతస్తుల పగోడాను, 72 అడుగుల ఖ్యాన్ ఆమ్ బోధిసత్వ విగ్రహాన్ని సందర్శించి, ప్రధాన బౌద్ధ ఆచార్యులును కలిసి కృష్ణా తీర బౌద్ధ వారసత్వ స్థలాలు, బౌద్ధాచార్యులు, అమరావతి నాగార్జున కొండ, ఇంకా నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం గురించి వివరించి, బుద్ధ వనం కు సంబంధించిన వీడియోను ప్రదర్శించగా థామ్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. తాను నాగార్జున కొండను సందర్శించాలని అనుకుంటున్నానని తెలిపారని శివనాగిరెడ్డి తెలిపారు. ఆచార్య నాగార్జునుడి రచనలను బుద్ధవనం ద్వారా ఈ తరానికి తెలియచెప్పే కార్య క్రమాలను రూపొం దించాలని బౌద్ధా చార్యులు సూచించారని, ఈ విషయాన్ని తాను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యకు తెలియ చెయ్యనున్నట్లుగా తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను గురించి, అమరావతి శిల్పకళ ప్రత్యేకత, కృష్ణా తీరం నుంచి శ్రీలంక ద్వారా బౌద్ధం దక్షిణాసియాదేశాలకు చేరిందని వియత్నాం బౌద్ధ ఆచార్యులు వివరించానని శివనాగిరెడ్డి తెలిపారు.

# గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలి

పెద్దవూర ఆగస్టు ప్రభాతవార్త

గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటిని ఇంటింటా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో నీటి వృధా కాకుండా చూడాలన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి మిషన్ భగీరథ నీరు అందే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఎప్పటికప్పుడు అప్పటికప్పుడు పరిశీలన చేసి మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, కర్నాటి పద్మారెడ్డి కిలారి మురళి యాదవ్, కోట అంజయ్య, మల్లికార్జున్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్ రెడ్డి



**ఆగస్టు 20 ప్రభాతవార్త తిప్పర్తి** భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనని స్మరించుకుంటూ తిప్పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి తో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని అన్నారు దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు అర్పించారని భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో పోటీపడేలా తీర్చిదిద్దిన మహానేత రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. అలాగే దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారు. పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని అన్నారు 18 ఏళ్ల నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్తుని నిర్ణయించే అవకాశం కల్పించారు స్థానిక సంస్థలో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు. టెలికం రంగంతో దేశంలో విప్లమాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఆ కలలని సహకారం కావాలంటే దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ. తిప్పర్తి మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజయ్య. నలపరాజు శ్రీనివాస్. వాడాల జానయ్య వనపర్తి శ్రీరాములు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

: హాలియా సీఐ, ఎస్ఐ

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 20:** హాలియా సర్కిల్ పరిధిలో గల గ్రామాలలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిర్వహించుకోవాలనీ హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్.ఐ సాయి ప్రశాంత్ లు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఏర్పాటు చేసుకునే ప్రతి విగ్రహానికి పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలనీ గ్రామాల వారిగా ప్రతి విగ్రహానికి ఒక నెంబర్ ఉంటుందని ఆ నెంబర్ ఆధారంగా నిమజ్జనం సమయంలో పోలీసుల వారికి విషయాన్ని తెలిపి నిమజ్జనం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఉండే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఏ రోజుకు ఆ రోజు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పటిష్ట భద్రత చేపడుతున్నట్లు తెలిపారు. ఘర్షణలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు చేపట్టుకోవాలనీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భక్తిశ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవాలి



**చిట్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త** బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. కులవృత్తిదారులతో మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరయ్యారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఎద్దులపురి కృష్ణ, దేశపాక రాజేష్, బొబ్బల రాంరెడ్డి, జిట్టా చంద్రకాంత్, సిలివేరు శేఖర్, సాగర్ల గోవర్ధన్, జగిని బిక్షం రెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, జిట్టా శేఖర్ తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత లకు పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చు

**జిల్లా కలెక్టర్**
**తేజస్ నంద్ లాల్ పవార్**

**మునగాల ,ఆగస్టు 20,ప్రభాతవార్త:**

పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. బుధవారం మునగాల మండలం, తాడ్వాయి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని పురవీధులను మురికి కాలువలు, ఇంటి ముందు ఇంకుడు గుంట లేకుండా వాడుకున్న నీరు రోడ్లపై ప్రవహించటం,కలియతిరిగి పరిశీలించారు. జ్వరంతో ఇబ్బంది పడి తగ్గిన వ్యక్తి తో ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక పోవటం, పరిసరాల పరిశుభ్రత లోపించడం, కొన్ని చోట్ల చెత్తను ప్రజలు ఖాళీ ప్రదేశాలలో వేయటం, జన ఆవాసాల మధ్య పిచ్చి మొక్కలు గుబురుగా ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ప్రతి ఇంటికి ఇంకుడు గుంట నిర్మించుకోవాలని సూచించారు. వాడుకున్న వృధా జలాలు ఇంకుడు గుంటలోకి మళ్లీస్తే ఇండ్ల ముందు నీరు నిల్వ లేకుండా



ఉంటుందని చెప్పారు. ఎక్కువ మంది గ్రామ పంచాయతీ సిబ్బంది ని ఉపయోగించుకొని ప్రతి బజారు లో జేసిబి ల ద్వారా పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రతి బజారు లో డెమోపాస్ స్ప్రే, బ్లీచింగ్ వెదజల్లాలని, ఫాగింగ్ చేయాలని ఎంపిడిఓ కు ఆదేశాలు జారీ చేశారు.తక్షణ సహాయ చర్యలు తీసుకునేందుకు 50,000 రూపాయల చెక్ ని అందజేశారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని ప్రజలు,ఈ విషయంలో భాధ్యతగా ప్రజలు అధికారులకు సహకరించాలని తాజా ఆహారం తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన నీరు త్రాగాలని ఇలా చేయటం ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్టవచ్చని సూచించారు. తాడ్వాయి గ్రామం లో నిర్వహిస్తున్న జ్వర సర్వే పై డాక్టర్లను అడగగా జూలై నుంచి ఇప్పటివరకు 6 వ విడత సర్వే నడుస్తుందని, 93 మంది జ్వరం కేసులు నమోదు అయ్యాయని తెలిపారు, వాటిలో 5 డెంగ్యూ కేసులు నమోదు అవ్వగా, ప్రస్తుతం 2 ఆక్టివ్ గా ఉన్నారని కలెక్టర్ కు వివరించారు. ఎయన్ఎం లను, ఆశా వర్కర్లను తమ పరిధిలో బాలింత లు ఎంతమంది ఉన్నారు గర్భిణీలు ఎంతమంది ఉన్నారు హై రిస్క్ కేసులు ఎన్ని ఉన్నాయి గత నెలలో ఎంతమంది ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరి అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆదూరి సురేష్ కి చెందిన ఇందిరమ్మ ఇల్లును పరిశీలించారు. కోట లక్ష్మి పూరి గుడిసె ఇంటిని పరిశీలించి అర్హత ఉంటే వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, లక్ష్మి,లోడంగి నాగ సైదమ్మ లు మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కలెక్టర్ కి విన్నపించుకున్నారు.అర్హత ఉంటే పరిశీలించి ఇవ్వాలని ఎంపిడిఓను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, వైద్యులు శ్రీశైలం, వినయ్, వైష్ణవి, పంచాయతీ కార్యదర్శి రాము,పిఆర్ఏ ఈ వసంత ఆర్ఐ రామారావు,ఏవో బి రాజు,ఎఎన్ఎం లు, ఆశావర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కే ఎల్ ఎన్ కు సేవా రత్న అవార్డు

**కోదాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



విశ్వ జనని పౌండేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో జరిగినసేవ పురస్కారాల కార్యక్రమంలో పట్టణానికి చెందిన న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్కు సేవా రత్న అవార్డు అందించినట్లు బుధవారం ఆయన తెలిపారు. సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డును పొందినట్లు ఆయన తెలిపారు. పలుమార్లు రక్తదాన కార్యక్రమాలు పేద విద్యార్థులకు పలు ప్రోత్సాహకాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి గతంలో పలు అవార్డులను పొందినట్లు ఆయన తెలిపారు. తాను నిర్వహించిన సేవా కార్యక్రమాలకు సేవా రత్న అవార్డు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు జబర్దస్త్ అప్పారావు టీవీ నటుడు అశోక్ కుమార్ బాలాజీ. రాగిణి. ఫౌండర్ వ్యవస్థాపకులు బొగ్గవరపు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా మెమెంటోను అందజేసి ప్రశంస పత్రాన్ని ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు న్యాయవాదులు కె.ఎల్ ఎన్. కు అభినందనలు తెలిపారు.

## ఆశయ సాధనకు కృషి చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వారోత్సవాలను బహుజన సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆ వేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయరామరావు మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. దోపిడీకి, ఆకృత్యాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా పోరుబాట పట్టి అణగారిన వర్గాలకు బహుజనుల శ్రేయస్ కు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా, అరాచక రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి బహుజన రాజ్యాధికారాన్ని సాధించినట్లు తెలిపారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత, విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు గుండు లింగరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, ఎస్ ఆర్ శ్రీను, గడ్డం సాంబశివరావు, నాగ బ్రహ్మాచారి, వీరాచారి, కాసాని శ్రీను, లాల్ బేగ్, కాసాని వెంకటనారాయణ, తుమ్మల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపి ప్రస్తుత మానవ జీవనశైలి ఆరోగ్య రక్షణకై నిత్యం ఉపయోగిస్తున్న కృత్రిమ ఎరువులతో కూడిన పదార్థాలకు బదులుగా సహజ ఎరువులతో (ఆర్గానిక్) తయారు చేయబడిన చిరు,తృణధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి సహజ ఎరువుల సేద్యం ద్వారా చేయబడుతున్న ఆహార పదార్థాలని వాడుకోవాలని ఈ సందర్భంగా హితవుపలికారు. గ్రామాల్లో విద్యార్థులు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి చైతన్య పరచాలన్నారు.అనంతరం గోపిని ఎన్ఎస్ఎస్ చైర్మన్ ,ప్రిన్సిపాల్ ప్రోగ్రాం అధికారులు డా.జాన్ పాషా,కర్నాటి శ్రీధర్ అధ్యాపకులు ఉపేందర్, మహేష్, ధనుంజయ, వీరన్న, రజిత, తేజశ్రీ, శైలజ, మణి, హేమలత శాలువాతో సత్కరించారు.

## లార్వ నిర్మూలన చర్యలు

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



నడిగూడెం మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షాలకు నీరు నిలువ ఉండడం తో దోమలు పుడుతున్నాయి.నీరు నిలువ ప్రాంతాలలో దోమల లార్వాను నాశనం చేసే తీమోఫాస్ మందును ను బుధవారము గ్రామంలో స్ప్రే చేశారు. గ్రామ కార్యదర్శి ఉమా ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో స్ప్రే చేయించడం జరిగింది. దీంతో దోమల పుట్టుకను నిరోధించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ వెంకన్న, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు, నడిగూడెం పల్లెదవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, గ్రామ పారిశుధ్య సిబ్బంది నాగరాజు, వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.




## యూరియా సక్రమంగా సరఫరా చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మండలంలోని కాగిత రామచంద్రపురం వ్యవసాయ పరపతి సహకార సంఘాన్ని రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేయాలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. మండల స్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఈ కమిటీలు రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్‌శాఖ అధికారులు ఉంటారని తెలిపారు.టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తుంటారని పేర్కొన్నారు.తాసిల్దార్ సరిత మాట్లాడుతూ యూరియా అర్హులైన రైతులకు మాత్రమే అందజేయాలని తెలిపారు.యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వము సరిపడా యూరియా అందజేస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి దేవప్రసాద్,ఎస్సై అజయ్ కుమార్, సొసైటీ చైర్మన్ గోసుల రాజేష్, సీఈఓ శ్రీనివాస్,సిబ్బంది అనిల్,రమేష్,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి**

**మునగాల,ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ని ఆదర్శంగా తీసుకుంటూ, యువత రాజకీయాల్లోకి రావాల న్నారు. ఆనాటి పునాదుల్లో నేడు దేశ పురోగతిని టెక్నాలజీని మనం గమనిస్తున్నామన్నారు.తొలుత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదా రావ్, గంధం సైదులు ,శెట్టి గిరి, శీను, గోపి, శర్మ, పనస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు పంపిణీ

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మండలంలోని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం లో దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి చెక్కును బుధవారం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్ పంపిణీ చేశారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి రుణం కింద ఎనిమిది లక్షల రూపాయల చెక్కును గండు శిరీష నాగరాజు కు అందజేశారు. సంఘ సభ్యులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని డీజే లపై పోలీసుల ఉక్కుపాదం

**డీజే లు పెడితే కేసులు నమోదు చేస్తాం**
**అన్ని రాజకీయ పార్టీలు, యువకులు పోలీసులకు సహకరించాలి**

*గరిడేపల్లి, ఆగస్ట్ 20, ప్రభాతవార్త*

:మండలంలో అనుమతులు లేకుండా డీ జే లు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డీజే లు నిర్వహణలో ఉన్నతాధికారులు కఠినమైన ఆదేశాలను జారీ చేశారని తెలిపారు. వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని మండలంలోని డీజే నిర్వాహకులను బైండవరి చేసినట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల క్రితం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో మండలంలోని సర్వారం గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తున్న విషయంపై 100కు డయల్ చేసి ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంటనే సర్వారం గ్రామానికి చేరుకొని డీజే నిర్వాహకులు షేక్ మోలాలి పై కేసు నమోదు చేసి డీజే కు ఉపయోగించిన ట్రాక్టర్ ని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని అన్ని రాజకీయ పార్టీల



నాయకులు, యువకులు స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమతులు లేకుండా డీజే లు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామాలకు చెందిన వ్యక్తులు ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు డీజీలను రద్దు చేశారని, అయినా కొంతమంది నిరక్ష్యంతో అవగాహన రాహిత్యంతో చిన్న చిన్న పండుగలకు, వేడుకలకు డీజే లను వినియోగిస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత వేడుకలకు, దేవాలయాలకు సంబంధిం చిన వేడుకలకు ఎటువంటి అనుమతులు లేకుండా డీజే లు పెట్టవద్దని ఆయన సూచించారు. డీజే ల విషయంలో ఉన్న అధికారుల ఆదేశాల మేరకు రాజీ పడే ప్రసక్తి లేదని ఎట్టి పరిస్థితుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీజే ల విషయంలో ప్రభుత్వం, ఉన్నత అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నట్లు ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పార్టీల నాయకులు, యువజన సంఘాలు, దేవాలయ కమిటీలు, చైర్మన్లు పరిస్థితిని అర్థం చేసుకొని అనుమతులు లేకుండా డీజే లు పెట్టేందుకు అవకాశం కల్పించవద్దని ఆయన కోరారు. మండలంలోని సర్వారం గ్రామంలో రాత్రి అనుమతులు లేకుండా డీజే పెట్టడంతో నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన విషయాన్ని మండలంలోని అందరూ గుర్తించాలని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరు అనుమతులు లేకుండా డిజి పెట్టవద్దని ఆయన కోరారు. డీజే నిర్వహించే వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా, దానికి ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేస్తామని, ఎవరు కూడా డీజే వినియోగించేందుకు వాహనాలు పెట్టవద్దని ఆయన వివరించారు. రాబోయే వినాయక చవితి పండుగను కూడా డీజే లు వినియోగించకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ జరుపుకొని భగవంతుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఎమ్మెస్పీ బలోపేతానికి కృషి చేయాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఆగస్టు 20:*

మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెస్పీ బలోపేతానికి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు హాజరై మండలంలోని శోభనాద్రి గూడెం గ్రామానికి చెందిన పెద్దపొంగు శ్రీను ను ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడిగా ఎన్నిక చేసి నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హోటల్స్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని పలు భోజన హోటళ్లను హుజూర్‌నగర్ మున్సిపల్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని అప్పారావు, రాజేశ్వరి, వసుంధర, న్యూఅప్పారావు భోజన, బిర్యాని సెంటర్లను పరిశీలించి భోజన పదార్థాలను, ప్లాస్టిక్ వాడకంను పరిశీలించారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ మాట్లాడుతూ అన్ని హోటల్స్ లో నిల్వ ఉన్న భోజన పదార్థాలు కనిపించలేదని భోజనానికి ఉపయోగిం చే విస్తరాకులను ప్లాస్టిక్ పేపర్‌తో తయారు చేసినవి కాకుండా అరటిఆకులు, విస్తరాకులు వాడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బం ది, హోటళ్ల యజమానులు పాల్గొన్నారు.

## మహాధర్నా పోస్టర్ విడుద

*హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పిఆర్టియుటిఎస్ హుజూర్ నగర్ మండలం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఆంకతి శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి ప్రభుత్వ పాఠశాలలో పీఆర్టీయుటీఎస్ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించి, అనంతరం సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని ,సిపిఎస్ విధానం భద్రత లేని, అయోమయానికి గురిచేసే విధానం అని,ఉద్యోగుల భవిష్యత్ రక్షణ కోసం సి.పి.ఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాలో ప్రతి సిపిఎస్ ఉద్యోగి తప్పనిసరిగా పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షులు మన్నెం వెంకట్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మీరావలి, జిల్లా కార్యదర్శి కొప్పుల బ్రహ్మ రెడ్డి , మండలం అసోసియేట్ అధ్యక్షులు సిరికొండ వెంకటయ్య , పోరెడ్డి వెంకట్ రెడ్డి , జిల్లా సత్యనారాయణ, వేణు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని పట్టించుకోని కుమారులపై చర్యలు తీసుకోవాలి

*గట్టుప్పల్,20ఆగష్టు,ప్రభాతవార్త:*

నామాపురం గ్రామానికి చెందిన బలం బీరప్ప తన ముగ్గురు కుమారులు తండ్రిని పట్టించుకోకుండా ఆస్తులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని వృద్ధాప్యంలో తనను రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు 9ఎకరాల 17గుంటల భూమి,2ప్లాట్లు,సొంత స్థలం ఉన్నాయని,పెద్ద కుమారుడు, చిన్నకుమారుడు హైద్రాబాద్‌లో జీవనం సాగిస్తుండగా,రెండవ కుమారుడు చాకచక్యంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని తనను పట్టించుకోవడం లేదని వాపోయారు.అంతేకాకుండా ఇంటిని తన అనుమతిలేకంఉడా అక్రమంగా కూలగొట్టి గ్రామ పంచాయతీ రికార్డులో నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసి,తన ముగ్గురు కుమారులకు సమానంగా ఆస్తిపంపిణీ జరిగేలా చూడాలని,తనకు న్యాయం చేయాలని బలం బీరప్ప అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కలెక్టర్,జాయింట్ కలెక్టర్,ఆర్డీవో,ఎంపిడివోలకు వినతి పత్రాలు అందజేసినా,అధికారులు నేటివరకు విచారణ చేపట్టకుండా ఎంపిడివో ,సెక్రటరీ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.వృద్ధాప్యంలో తండ్రిని పట్టించుకోని కుమారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

ఎంపిడివో వివరణ:

గట్టుప్పల్ ఎంపిడివో మాధవరెడ్డిని ఈ విషయంపై వివరణ కోరగా,బాలం బీరప్ప పేరుమీద ఎలాంటి పత్రాలు లేవు కనుక దాన్ని అధికారికంగా విచారణకు మా వద్ద ఏ అధికారం లేదని తెలిపారు.బీరప్ప రెండవ కుమారుడికి డైరెక్టుగా రిజిస్ట్రేషన్ అయినందున ,బాలం బీరప్పవద్ద ఎలాంటి పత్రాలు లేనందున చర్యలు తీసుకునేందుకు ఎలాంటి అర్హత లేదని అన్నారు.ఏమైనా అవకతవకలు ఉంటే కోర్టుద్వారా పరిష్కరించుకోవాలని చెప్పానని ఎంపిడివో వివరణ ఇచ్చారు.

## రామాపురంలో నూతన రేషన్‌కార్డులు పంపిణీ

*మేళ్లచెరువు ఆగష్ట్ 20 ప్రభాతవార్త*



మండలంలోని రామా పురం గ్రామంలో బుధవారం లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులను మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వం రావు అందజేశారు. గ్రామం లోగల పేదలందరికీ, అర్హు లం దరికీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమా ద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దొంతగాని శ్యాంకుమార్,గ్రామ పెద్దలు కొట్టె మాధవ రావు,దాసరి శ్రీను,షేక్ జాన్‌మియా,చలమల రాఘవయ్యతోపాటు పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

## గంగానగర్‌లో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన సర్వే



*మేళ్లచెరువు ఆగష్ట్ 20 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల గంగానగర్ కాలనీలో బుధవారం నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రదానమంత్రి అవాస్ యోజన సర్వే కార్యక్రమాన్ని, లబ్దిదారుల వివరాల సేకరణ, ఫేస్ రిజల్వేషన్ యాప్‌లో నమోదు చేసే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్,గ్రామ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు లబ్దిదారులు,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులపై కొత్త చట్టం పార్లమెంట్ లోప్రవేశ పెట్టడం హర్షణీయం చింతలపాలెం ( ప్రభాత వార్త) ఆగస్టు 20:దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రతినిధులకై కొత్త చట్టాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో ప్రవేశ పెట్టడం హర్షణీయం అని బీజేపీ మండల అధ్యక్షుడు ప్రత్తిపాటి విజయ్ అన్నారు. ప్రధాన మంత్రి, మంత్రులు, ఏ ప్రజా ప్రతినిది అయినా నేర చరిత్ర కలిగి 30 రోజులు జైలు పాలైతే మరుసటి రోజు పదవి ఊడిపోతుంది అనే చట్టం చరిత్రాత్మకం అన్నారు. ఈ చట్టాన్ని నిందించేవారు ఎవరైనా అవినీతి పరులు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సామాన్య ప్రజలకు మాత్రమే శిక్షి ంచే చట్టాలు ఉన్నాయన్నారు. దేశంలో ఎన్ని చట్టాలు వచ్చిన రాజకీయ నేతలు మాత్రం తప్పించుకుంటూనే ఉన్నారు. మొదటి సారి ప్రజా ప్రతినిధులకు కూడా చట్టాలు కటినంగా అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. రాజకీయాన్ని అడ్డుగా పెట్టుకొని అవినీతి రాజకీయం చేసే వారికి ఈ బిల్లు ఒక హెచ్చరిక అన్నారు. ఈ బిల్లు ఉద్దేశ్యం అవినీతి లేని పరిపాలన, ప్రజలకు అందించడం అని తెలిపారు.

## పేదలకు అన్నదానం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 20 ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన పెండ్యాల నాగరాజు ఉమాదేవి దంపతుల కుమారుడు నాగప్రేమ్ సాయి జన్మదినంను పురస్కరించుకొని వాసవి వనితా,వి క్లబ్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగులకు, వారి బంధువులకు, స్థానికులకు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రవికుమార్‌లు మాట్లాడుతూ కుమారుడి జన్మదినం పురస్కరించుకొని పేదవర్గాల కు అన్నదానం అందించి ఆకలి తీర్చడం ఎంతో గొప్ప విషయమని దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు క రాలపాటి పాపారావు,వీరవల్లి వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు,కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీ ష్,రాంనరేష్,బూరుగ శ్రీనివాసరావు,ఉప్పలంచు సతీష్,గుడిపాటి ప్రవీణ,కాలంగి చిననర్సింహారావు,ధూళిపాల శ్రీనివాసరావు,దోర్నాల దయాకర్,చిల్లంచర్ల గీత ఆనంద్,అత్తలూరి నర్సింహారావు,కామిశెట్టి స్రవంతి, ఆదినారాయణ, పబ్బతి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరునికి ఘనంగా అభిషేకములు

*మేళ్లచెరువు ఆగష్ట్ 20 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ప్రదోషవ్రతం, శివపూజ సందర్భంగా నందీశ్వరునికి జలాభిషేకములు, శ్రావణ అభిషేకములు, శ్రీస్వయంభు శివలింగమునకు పాలాభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు అనేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చ నలు,ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివ ధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,సుదర్శనం ప్రసాదాచార్యులు, భ క్తులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో వైద్యం అందక వృద్ధురాలు మృతి

*మర్రిగూడ,20ఆగష్టు,ప్రభాతవార్త:*

" వైద్యో నారాయణో హరీ: " అనే చందంబున మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు రోగులపట్ల ధారుణంగా మారిందని మర్రిగూడ మాజీ ఎంపిపి అనంత రాజుగౌడ్,మృతురాలి సమీప బంధువులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం మర్రిగూడ పోలీసుల రంగప్రవేశంతతో







సద్దుమణిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.

మర్రిగూడ మండలం రాజపేటతండా గ్రామపంచాయతీకి చెందిన జింకల సత్తమ్మ(68) గత రెండు రోజులుగా అస్వస్థతకు గురైంది.దీంతో సత్తమ్మను బంధువులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.తిరిగి రెండవరోజు బుధవారం కూడా చికిత్స నిర్వహిస్తూ ఉండగా చనిపోయింది.దీంతో ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సత్తమ్మ చనిపోయిందని మృతురాలి బంధువులు,స్థానికులు ఆసుపత్రిలోనే ఆందోళన చేశారు.అనంతరం మర్రిగూడ మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ ఆసుపత్రిలో ఉన్న సత్తమ్మ మృతదేహాన్ని సందర్శించి,వెంటనే వైద్యఆరోగ్య కమీషనర్‌కు ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేశారు.చికిత్స నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తక్షణచర్యలు తీసుకోవాలని ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేశారు. తక్షణం చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇవ్వడంతో శవంతో సహా బంధువులు అక్కడినుండి నిష్క్రమించారు.ఏదిఏమైనా రోగికి పూర్తి స్థాయిలో చికిత్సను అందించడంలో 30 పడకల ఆసుపత్రిలో ఉన్న వైద్యులు ,సిబ్బంది విఫలమయ్యారని మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ మర్రిగూడమండల విలేకరులతో మాట్లాడారు.ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చించి రంగు హంగులతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత, పైగా మెయింటెనెన్స్ సరిగ్గా లేనందున రోగులు మరణాలకు గురవుతున్నారని,తక్షణ చర్యలుచేపట్టేందకు జిల్లా కలెక్టర్,వైద్య ఆరోగ్య జిల్లా అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ యువ నాయకుడు వెంకటేష్‌కి జన్మదిన వేడుకల్లో

*గ్యట్టుప్పల్ ప్రభాతవార్త 20*

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలంలో ఆర్ఎస్ యువ నాయకుడు కుండే వెంకటేష్ జన్మదిన సందర్భంగా పార్టీ నేతలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెరట్పల్లి మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ నాయకుడు గొరిగే సత్యయ్య మాట్లాడుతూ – "వెంకటేష్ ఆయురారోగ్యాలతో ఉండి ఇలాంటివి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు.పుట్టినరోజు వేడుకల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, యువత, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 81వ జయంతి



*చండూరు,20ఆగష్టు,ప్రభాతవార్త:*

మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 81వ జయంతిని బుధవారం చండూరు మున్సిపల్ కేంద్ధంలో రాజీవ్‌గాంధీ చౌరస్తావద్ద కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి భాస్కర్ సాగర్,వంగూరి యాదయ్యయాదవ్,గండు వెంకట్ గౌడ్,ఇరిగి శంకర్,ఇరిగి మల్లేష్,ఎరుకల శ్రీనివాస్‌గౌడ్,సయ్యద్ జావిద్.సర్వేషాచారి,బొమ్మకంటి సత్యనారాయణ, రాపోలు వెంకటేశం,బొమ్మకంటి మల్లేష్,దేవా,ఎర్రజెల్ల నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## వార్త జాతీయ దినపత్రిక వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



*చండూరు,20ఆగష్టు,ప్రభాతవార్త:*

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 29వ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను బుధవారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆవిష్కరించారు.స్వేఛ్ఛాయుత భావ వ్యక్తీకరణకు పత్రికలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, చామలపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కట్టెకోల రామేశ్వర్‌రావు,గంట శ్రీనివాస్,మాధగోని ఆంజనేయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీకి సంబంధంలేని వ్యక్తులతో కార్యక్రమాలు నిర్వహించవద్దు..

*చండూరు,20ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు మండల,మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్‌పార్టీకి సంబంధంలేని నాయకులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించవద్దని,అదేవిదంగా కార్యక్రమాల్లో పాల్గొనవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మున్సిపల్ కాంగ్రెస్‌పాఈర్ట అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్‌లు తెలిపారు.ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నాయకులమని చలామణి అయ్యే,పార్టీకి సంబంధంలేనివారితో తెలిసి,తెలియక కార్యక్రమాల్లో పాల్గొనవద్దన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుల సమాచారంతో పాల్గొనే కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు.పార్టీ అధ్యక్షుల అనుమతి తీసుకోకుండా పార్టీకి సంబంధంలేనివారి కార్యక్రమాల్లో పాల్గొన్నవారిపై చర్యలుతప్పవని వారు హెచ్చరించారు.

## రాజీవ్‌గాంధీ ఘన నివాళులు



*మర్రిగూడ,20ఆగష్టు,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల కేంద్రంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య,మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,మర్రిగూడ మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్,అల్వాల్‌రెడ్డి,రవి,తదితరులు ఆపల్గొన్నారు.

## నామాపురం -అంతంపేట రహదారి బీభత్సం ...రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలి

*గట్టుప్పల్,20ఆగష్టు,ప్రభాతవార్త:*



మండలం నామాపురం నుండి అంతంపేట వరకు ఉన్న రహదారి గుంతలమయంగామారి వర్షాకాలంలో నీరునిలిచిపోవడతో ప్రజలకు నరకయాతనగా మారింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా ఈ రోడ్డు పరిస్థితిమాత్రం మారకపోవడం స్థానికులను తీవ్ర ఆవేధనకు గురిచేస్తోంది. ప్రజలు నిత్యం రాకపోకలకోసం ఈ రహదారినే ఆధారపడు తుంటారు. కానీ గుంతలకారణంగా వాహనాలు నడపడం కష్టంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.ఎమర్జెన్సీ పరిస్థితుల్లో చిక్కుకుంటే ప్రాణాలు గాలిలో దీపాల్లాగా మిగిలిపోతాయని గ్రామస్తులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.ఫ్లోరోసిస్ బాధితులు,వృధ్ధులు,రోగులు ఈ మార్గంలో ప్రయాణించడం మరింత కష్టసాధ్యమైంది.తాజాగా నామాపురంనుండి అంతంపేటవరకు ఒక వికలాంగుడిని దించేందుకు వెళ్లిన సందర్భంలో ఈ ధారుణ పరిస్థితిని ప్రత్యక్షంగా చూశామని,అందుకు సంబంధించిన సాక్ష్యంగా ఫోటులు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

## గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

*గట్టుప్పల్,20ఆగష్టు,ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకోసం తెలంగాణ పోలీస్‌శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లోనే అనుమతులకోసం ధరఖాస్తు చేయాలని ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి తెలిపారు. గణేష్ మండప నిర్వాహకులు ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్‌లోనే అనుమతిప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలసమయంలో విద్యుత్,అగ్ని ప్రమాదాలకు సంబం ధించిన భద్రతీ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు మండపాలవద్ద నిర్వాహకులు ఉండాలని స్పష్టం చేశారు. సౌండ్ సిస్టం ప్రజలకు ఇబ్బందులు కలిగించేవిదంగా ఉండకూడదని,అలాగే డిజెలు నిషేధించబడ్డాయని అన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే 100కు డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రామాచారిని పరామర్శించిన కూసుకుంట్ల

*మర్రిగూడ,20ఆగష్టు,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకకుడు,సింగిల్ విండో డైరెక్టర్ గుంటోజు రామాచారి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకుని రామాచారిని పరామర్శించారు.అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వైదుల సూచనలమేరకు మందులు వేసుకుని,ముందు జాగ్రత్తవహించాలని సూచించారు. అనారోగ్యంపట్ల అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్,రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,సీనియర్ నాయకుడు రామిడి వెంకటరమణారెడ్డి,యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్,వెంకటేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన మాజీ ఎంపిపి



*చండూరు,20ఆగష్టు,ప్రభాతవార్త:*

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవ సంచికను బుధవారం స్థానిక మాజి ఎంపిపి తోకల వెంకన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి మద్యవారధిగా పత్రికలు పనిచేస్తూ,ప్రజాసమస్యలను వెలికితీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు అబ్బనబోయిన అంజయ్యయాదవ్,నారబత్తుల విశ్వనాథం,సోము కృష్ణయ్య,గంట శ్రీనివాస్,మాదగోని ఆంజనేయులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి అనుగ్రహం పొందాలి..



*చింతపల్లి,20ఆగష్టు,ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ గొల్లపల్లి గ్రామ పెద్దమ్మతల్లి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి పండుగ సందర్భంగా కంకణాల వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగిఉండాలని అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలందరూ పెద్దమ్మతల్లి అనుగ్రహంతో సుఖ సంతోషాలతో,పాడిపంటలతో,మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని ఆయన పెద్దమ్మతల్లిని వేడుకున్నారు.దేవాలయాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు,గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి

### శివసత్తుల పూనకాలు.. పోతరాజుల విన్యాసాలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి అని కరస్పాండెంట్స్ గుత్తా మహేందర్ రెడ్డి, అరూరి రాజు, ప్రిన్సిపల్స్ వలిగొండ శంకర్, పంతంగి నర్సింహ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల, ఉరుమడ్ల గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రావణమాసం చివరి వారం సందర్భంగా బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థినిలు బోనాలను నెత్తిన ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊగిపోయారు. అనంతరం సంస్కృతి, సంప్రదాయాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యార్థుల వేషధారణలు, విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు



విద్యార్థులు నృత్యాలు చేసి సందడి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బోనాలు అని అన్నారు. విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ పండుగల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పట్ల జనార్ధన్, ఉయ్యాల శేఖర్, హంసశ్రీ, నిర్మల, ఎ. స్వరూప, వలిగొండ సంగీత, డి. సుజాత, ఆర్. స్రవంతి, ఎ. ఇందిరా, టి. సుజాత, ఎస్. కవిత, బి. స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

*చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గతేడాది గ్రామానికి చెందిన గుమ్మి రవీందర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి రూ. లక్ష, మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్ గౌడ్, కొండె శ్రీశైలం, పానుగుల్ల రాములు రూ. 30వేలు విరాళంగా అందజేయడంతో మొత్తం రూ.1.30 లక్షలు పాఠశాల పేరిట తెలంగాణ గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఆ డిపాజిట్‌పై వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థుల ప్రోత్సాహకానికి వినియోగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను వచ్చిన రూ.10వేలు వడ్డీని 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిన ఉప్పల అజయ్ కు రూ. 3,500, ద్వితీయ స్థానంలో నిలిచిన వలిగొండ గాయత్రికి రూ. 2,500 నగదును దాత గుమ్మి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో హాజరు శాతం, పరీక్షల ఫలితాల ఆధారంగా ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.4,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబిహా, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, వహీద్, నర్సయ్య, లీలావతి, వాలంటీర్ చందన, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూసి బీసీ గురుకుల పాఠశాలలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

### ప్రిన్సిపాల్ వంటపాక సుధాకర్....!!

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 20** కేతేపల్లి మండలం బొప్పారంలో గల మహాత్మా జ్యోతిబా పూలే మూసి గురుకుల పాఠశాలలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం బుధవారం జరిగింది,ఈ సమావ్నేశ ప్రిన్సిపాల్ వంటేపాక సుధాకర్ అధ్యక్షతన విద్యార్థులతల్లిదండ్రులతో నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన సలహాలు,సూచనలు, సమస్యలు ప్రిన్సిపాల్ కు తెలియజేశారు,అందుకు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి వివరించిన వెంటనే పాఠశాల శాశ్వత సమస్య అయినటువంటి త్రాగునీటి కోసం ఆరో ప్లాంటును మంజూరు చేశారని తెలిపారు, అలాగే పాఠశాల భవన నిర్మాణంలో జరిగే జాభ్యతను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని మీరు కూడా మాతో కలిసి



రావాలని తల్లిదండ్రులకు సూచించగా తల్లిదండ్రులు సైతం సానుకూలతను వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు సైతం భవిష్యత్తు ప్రణాళికలను పరిష్కారం చూపించే దిశగా ముందుకు రావాలని కోరారు అందుకు తల్లి దండ్రులు మా సహకారం ఎల్ల వేళలా ఉంటుందని, తెలిపారు పాఠశాల అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషిపట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు అనంతరం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

# సోమయ్య ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే వీరేశం హామీ



### పెద్దకొడుకుగా అండగా ఉంటా...

### ఎమ్మెల్యే తో ఫోన్లో మాట్లాడించిన కార్యకర్తలు..

**కట్టంగూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త,** ఆంధుడి కుటుంబానికి నేనున్నా అంటూ అభయాస్తమిచ్చి ఇంటి నిర్మాణానికి తాను సొంత డబ్బులతో నిర్మించి ఇస్తానని, బాధ్యత తనదే అంటూ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చాడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. వివరాల్లోకి వెళితే కట్టంగూరు మండలం పరిధిలోని కలిమెర గ్రామానికి చెందిన వేములకొండ సోమయ్యకు రెండు కండ్లు కనిపించవు, ఆయనతో పాటు వృద్ధురాలైన తల్లి పార్వతమ్మ సాయంగా ఉంటుంది. వీరికి ఎలాంటి ఆస్తిపాస్తులు అంటూ ఏమీ లేవు.. ప్రభుత్వం ఇచ్చే పింఛన్ పై ఆధారపడి జీవిస్తుంది ఆ కుటుంబం. నిలువ నీడ లేని ఆ కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇదంతా బానే ఉంది కానీ సోమయ్యకు ఇంటిని నిర్మించేందుకు ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు అడ్డుగా ఉండటంతో పాటు ఆర్థిక ఇబ్బంది ఉంది. దీంతో విషయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న నకిరేకల్ శాసనసభ్యులు బుధవారం ఉదయం కలిమెర గ్రామానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిన్నపురెడ్డి మధురెడ్డితో పాటు, ఇతర నాయకుల ద్వారా సోమయ్య ఆర్థిక పరిస్థితిని, స్థితిగతులను తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లాల్సిందిగా ఆదేశించాడు. దీంతో వారు సోమయ్య ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే వీరేశంతో ఫోన్లో మాట్లాడించారు. ఈ సందర్భంగా సోమయ్య, ఆయన తల్లి ఎమ్మెల్యే వీరేశంతో మాట్లాడి తమ గోడును వెళ్లబోసుకున్నారు... దీంతో ఎమ్మెల్యే ఏమి బాధ పడవద్దని.. తాను మీకు పెద్ద కొడుకుగా అండగా ఉంటానని మీరు ఇంటి నిర్మాణాన్ని ఏ విధంగా నిర్మించుకోవాలనుకుంటే ఆ విధంగా నిర్పించుకునేందుకు తాను స్వయంగా ఆర్థిక సహాయం అందజేస్తానని ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వీరేశం భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వడమే ప్రభుత్వం బాధ్యత అంటూ ముందుకు వెళ్తున్నామని, నకిరేకల్ నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రభుత్వ ఇల్లు మంజూరైనప్పటికీ ఏ దిక్కు లేకుండా ఉన్నవారికి ఇంటి నిర్మాణం చేసుకోవడం కోసం మీ పెద్ద కొడుకుగా నేను ముందుండి నా సొంత ఖర్చుతో నిర్మిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీరేశానికి వేములకొండ పార్వతమ్మ, ఆమె కుమారుడు సోమయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కత్తుల శంకర్, ఖమ్మంపాటి వెంకన్న, ఖమ్మంపాటి యాదయ్య, పూదోటి ఆనంద్ , కత్తుల యాదయ్య, ఊట్కూరి శంకర్, కత్తుల దొడ్ల శంకర్, ఊటుకూరి కృష్ణయ్య, గుండగోని తిరుపతయ్య, మాదగోని యాదగిరి, పసునూరి శంకర్, బెల్లి వెంకన్న, కట్ట రాములు, బెల్లి నరసింహ, కత్తుల మధు తదితర నాయకులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఉద్యమకారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ చెరుకు సుధాకర్

*నకిరేకల్ ప్రభాత వార్త ఆగష్టు 20*



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మాజీ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు చిర్రబోయిన సత్యనారాయణ జన్మదిన వేడుకలను నకరేకల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దిన వేడుకలలో తెలంగాణ ఉద్యమ కారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ పాల్గొని కేకు కట్ చేయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ కారుల ఐక్యత ఆశయాల కోసం పోరాడుతామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు చెరుకు సతీష్ నార్కెట్పల్లి రమేష్ జనసేన పార్టీ అధ్యక్షులు విక్కీ రామ్‌యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నోముల వెంకటేశ్వర్లు యాదవ్. సాయి నాగార్జున రెడ్డి రాములు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల నూతన కమిటీ నియామకం

*చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :*

నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల మండల నూతన కమిటీని సంఘం మండల అధ్యక్షుడు అంశల అనిల్‌కుమార్ బుధవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చికిలంమెట్ల సైదులు (తాళ్లవెల్లంల), కామాటి సురేష్ (గుండ్రాంపల్లి), మునుగోటి లింగయ్య (చిన్నకాపర్తి), చికిలంమెట్ల సత్తయ్య (చిట్యాల), ప్రధాన కార్యదర్శులుగా చిట్యాల పాండు (వెలిమినేడు), వేముల రమేష్ (ఉరుమడ్ల), కార్యదర్శులుగా సిగినమెట్ల లింగస్వామి (ఏపూరు), గడిగల శేఖర్ (ఎలికట్టే), అక్కెనపల్లి నాగరాజు (వనిపాకల), కోశాధికారిగా శివలింగం (ఏపూరు)లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ ఐక్యతను కాపాడుతూ, సభ్యుల సంక్షేమం, సంఘ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి వేముల.....!!

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 20*



నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈరోజు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక యువ నాయకుడు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కొనేయాడారు, బుధవారం రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,అనంతరం వారు మాట్లాడుతూ యువతరం రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ చౌదరి రజిత శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలో కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి

ఆసుపత్రుల్లో రేబిస్ వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచాలి ..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 20:** ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో కుక్కలకు నూటికి నూరు శాతం వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో ప్రజల పై కుక్కల దాడులు, కుక్క కాట్ల పై సమీక్ష నిర్వహించారు. అన్ని మున్సిపాలిటీలలో ఉన్న కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం నల్గొండ మున్సిపాలిటీలో మాత్రమే ఎనిమల్ బర్త్ కంట్రోల్ విభాగం ఉందని, ఇతర మున్సి పాలిటీ లలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటు కు అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ప్రజలు కుక్కకాటుకు గురైన సందర్భం లో సంప్రదించేందుకుగాను అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా కుక్క కాటు కోసం హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క కరిచిన తర్వాత తీసుకోవాల్సిన వ్యాక్సిన్, రేబిస్ వ్యాధి సోకితే దానిపరిణామాలపై అందరికీ అర్థమయ్యే విధంగా పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రేబిస్ వ్యాధి సోకిన వ్యక్తులు ఎలా ఉంటారో స్పష్టంగా తెలియజేసే ప్రయత్నం చేయాలన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న వారం, పది రోజుల్లో జంతు ప్రేమికులు కుక్కలను దత్తత తీసుకునే డ్రైవ్ ను ప్రారంభించాలని , అలాగే కుక్కలకు వ్యాక్సినేషన్ వేసే కార్య క్రమాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని, అనంతరం ఇతర మున్సిపాలిటీలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. కుక్కలను పెంచుకునే యజమానులు తప్పనిసరిగా కుక్కలకు వ్యాక్సిన్ వేయించడంతో పాటు, ఇంట్లో ఉన్న అందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కుక్కకాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, అంతేకాకుండా ఇమ్యునో గ్లోబలిన్ సైతం అందుబాటులో ఉందని, ఎవరికైనా కుక్క కరిస్తే వెంటనే వ్యాక్సిన్ తీసుకోవాలని చెప్పారు. కుక్కలకు వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత నమోదు చేసుకోవడమే కాకుండా తిరిగి ఎప్పుడు వ్యాక్సిన్ ఇవ్వాలో ఒక కార్డును జారీ చేయాలని అన్నారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్క కాటు బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని, ముఖ్యంగా మిగిలిపోయిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయడం వల్ల వాటిని తినేందుకు వచ్చిన కుక్కలు మనుషులను కరుస్తున్నాయని , అందువల్ల రోడ్లపై మిగిలిపోయిన ఆరపదార్థాలు వేయవద్దని కోరారు. కుక్కలు కరుస్తున్నాయని ఎవరు కుక్కలకు ప్రమాదాన్ని తీసుకురాకూడదని, ఎట్టి పరిస్థితులలో కుక్కలను చంపవద్దని ఆమె స్పష్టం చేశారు. మున్సిపల్ ప్రాంతాలలో చెత్త ఉండే ప్రదేశాలను గుర్తించి తక్షణమే చెత్తను తొలగించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం చెత్త కుప్పలు తొలగించాలని, ఇకపై గ్రామీణ ప్రాంతం నుండి ఒక్క కుక్క కాటు కేసు కూడా రాకూడదని అన్నారు.. చాలామంది కుక్కల యజమానులు ఉదయం సాయంత్రం సమయాలలో కుక్కలను బయటికి వదలడం జరుగు తున్నదని, ఆ సమయం లోనే అవి ప్రజలను కరిచేందుకు ఆస్కారం ఉందని, అలా కుక్కలను బయటకు వదిలే వారిని గుర్తించి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అన్ని మున్సిపల్ ప్రాంతాలలో కుక్కల ప్రేమికులు, పెట్ లవర్స్ క్లబ్ ల ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో సహా కుక్కకాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని ,కుక్క కరిచిన వారు తప్పనిసరిగా కుక్కకాటు తీవ్రతను బట్టి వ్యాక్సిన్ డోసులు తీసుకోవాలని, కుక్కలు పెంచుకునే వారు కూడా వ్యాక్సిన్ వేయించు కోవాలని, కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించా లని కోరారు. కుక్కకాటుకు కట్టుకట్ట వద్దని, కులాయి కింద గాయాన్ని ఉంచి శుభ్రంగా కడగాలని తెలిపారు. కుక్కకాటు తీవ్రతను బట్టి వ్యాక్సిన్ డోసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ పెంచుకున్న కుక్కలకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఏనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా కలెక్టర్ కు తెలుపగా, మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రవి, జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

లేకుండా ఎన్నికలకు వెళ్తే యుద్ధమే..

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 20 :** పీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేకుండా ఎన్నికలకు వెళ్తే యుద్ధం తప్పదని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితే కొన్ని జనార్ధన్ గౌడ్ హెచ్చరించారు. ఈ నెల 25న ఇందిరా పార్కు వద్ద జరిగే సత్యాగ్రహ దీక్ష కార్య క్రమానికి సంబంధించిన పోస్టర్ నీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో బుధవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయని, మూడు నెలలు గడిచిపోయినా ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదన్నారు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్. కృష్ణన్న సత్యగ్రహ దీక్ష హైదరాబాద్ కేంద్రంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు, కవులు, రచయితలు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పెద్ద ఎత్తున హాజరై సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేసి బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లని సాధించుకునేంతవరకు పోరాటం కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు కొంపల్లి రామన్న గౌడ్, మల్లికార్జున్, మహేష్, జితేందర్, శైలేందర్, సతీష్, భాస్కర్, మహేష్ యాదవ్, యాదగిరి యాదవ్, రాజు యాదవ్, భాస్కరాచారి, లక్ష్మణ చారి పాల్గొన్నారు .

# ఘనంగా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 20 :** సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే 143) జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలను నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక రైల్వే ఫ్లై ఓవర్ వద్ద గల నల్లగొండ ప్రెస్ క్లబ్ లో జయశంకర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్క రించి జర్నలిస్ట్ యూనియన్ అధ్య క్షునిగా ఆయన సేవలను కొనియాడారు. పెద్ద సంఖ్యలో హాజరైన వివిధ మీడియా సంస్థల జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ ప్రత్యేక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ చేయడంతో పాటు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్, టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది జానయ్య, ప్రచార కార్యదర్శి ఉబ్బని సైదులు, నీలకంఠం మధు, కత్తుల యశ్వంత్, కత్తుల యాదగిరి, కంది బజరంగ్ ప్రసాద్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగ్ శ్రీనివాస్, చిలుముల నరేందర్, కారింగు వెంకన్న, హరి, బోగరి రామకృష్ణ, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.




# జి.చెన్నారం నుండి అనంతారం రోడ్డును వెంటనే నిర్మించాలి

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు పరిశీలన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



**నల్గొండ రూరల్ ఆగస్టు 20, ప్రభాతవార్త:** సిపిఎం నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జి. చెన్నారం గ్రామంలో రోడ్డు పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ..రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకురావడానికే గాక, నిత్యజీవిత అవసరాలకు కూడా నడవలేని స్థితిలో ఉన్న రోడ్డు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం పత్రికలకే పరిమితమైన ప్రకటనలు చేస్తుందని, వాస్తవానికి ఒక్క రోడ్డు కూడా సరిచేయని దుస్థితి కొనసాగుతుందని విమర్శించారు. చెన్నారం నుండి అనంతారం వరకు వెళ్లే రహదారి అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, వందలాది మంది రైతులు ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు తరలించడానికి వినియోగిస్తున్నారని తెలిపారు. కానీ గుంటలమయమై దిగబడిన ఈ రహదారి కారణంగా రాకపోకలు పూర్తిగా కష్ట సాధ్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నిధులు మంజూరు చేసి రహదారి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఉపాధి హామీ నిధుల నుండి అయినా రహదారులను నిర్మించాలని కోరారు. సమస్యను విస్మరిస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న, కట్ట అంజయ్య, మానుపాటి ఎల్లయ్య, దర్శనం రాములు, మారగోని శేఖర్, నలబోతు సాంబయ్య, ముక్కామల పెద్దులు, దర్శనం రాములు, నలబోతు నాగరాజు, మారగోని అంజయ్య, ఉప్పనూతల వెంకులు, మైలపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ లో గణేష్ నవ రాత్రుల పీస్ కమిటీ మీటింగ్ నిర్వహణ



**నల్గొండ రూరల్ ఆగస్టు 20, ప్రభాతవార్త:** నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ నందు గణేష్ నవరాత్రుల గురించి బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు, రూరల్ ఎస్సై సైదా బాబు లు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి సూచన మేరకు గణేష్ నిమజ్జనం ను 11 రోజులలోపు పూర్తి చేయాలని, నిమజ్జనం ను రాత్రి 10 గంటల లోపు పూర్తి చేయవలెనని, గణేష్ విగ్రహ నిర్వాహకులు మానిటరింగ్ గురించి ప్రతి ఒక్కరూ ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని, గణేష్ నిమజ్జన సమయంలో డీజే లకు అనుమతులు లేవని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం చేసు కోవలసినదిగా పీస్ కమిటీ సభ్యులకు మరియు ఆర్గనైజర్లకు తెలియజేయడమైనది.

## కనుల విందుగా కన్నయ్య పండుగ

**కొండమడుగులో శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు**

*బీబీనగర్, ఆగస్టు 20 (ప్రభాతవార్త):*

సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో కొండమడుగు గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ప్రధాన రహదారిలో అంగరంగ వైభవంగా కోలాటాలు వేస్తూ ఊరేగింపు నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కొండమడుగు భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి రోజున కొండమడుగు గ్రామంలో తుమ్మల లక్ష్మి నారాయణ ఇంటి వద్ద వేదికను ఏర్పాటు చేసి స్వామి వారి విగ్రహాన్ని కొలువు తీర్చి, ప్రతిరోజు జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 5వ రోజు బుధవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భగవంతుడు శ్రీకృష్ణుడు మాత్రమే అందరి దైవంగా గుర్తించాలని, శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకు మధ్య అష్టమి తిథిలో జన్మించి, జ్ఞాన అజ్ఞానములకు వారధిగా ఉన్నాడని తెలియజేసేందుకు ఊరేగింపు కార్యక్రమం చేపట్టినట్లు ప్రబోధ సేవా సమితి





సభ్యులు తెలిపారు. మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చునని అన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ , కాంగ్రెస్ నాయకురాలు సుర్వి తులసి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, బీజెపి నాయకులు పాందురంగం రావణ బోయిన చంద్రకళ నారాయణ, కనక బోయిన రాజ మల్లేష్, భువనగిరి బాల నరసింహ్మా, గుండ్ల మల్లేష్, తుమ్మల సుదర్శన్, వెంకటేష్, త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి జ్ఞాన వేదిక కొండమడుగు భువనగిరి కమిటీ సభ్యులు బి. దేవేందర్ తుమ్మల లక్ష్మీ నారాయణ, శంకర్ నాగరాజు లింగస్వామి లతా లలిత ధనలక్ష్మి శ్రీనాథ్ శివ రేఖ కవిత లావణ్య సాయిరాజు వాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు వెంటనే కేటాయించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

*బీబీనగర్, ఆగస్టు 20 (ప్రభాతవార్త):*

కొండమడుగు గ్రామంలో 8,9 సంవత్సరాల క్రితం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించకపోవడంతో శిథిలావస్థకు చేరాయని వెంటనే వాటిని పేదలకు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ నిర్మాణం పూర్తయి 8,9 సంవత్సరాలు అవుతున్నప్పటికీ పేదలకు కేటాయించకపోవడంతో ఇండ్లకున్న ఇనుప తలుపులు, ఇనుప కిటికీ రెక్కలు, వేసిన తాళాలు జంగు పట్టి శిథిలమైపోతున్నాయని, ఇండ్ల స్లాబులపైన ఉన్న ఫ్లోరింగ్ బెచ్చులు, బెచ్చులు ఊడిపోయి ఇసుక తేలుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మొదటిసారి ఏర్పడ్డ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ పేదలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ పేదలకు ఇండ్లను కేటాయించలేదని



గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా కూడా పేదలకు ఇండ్లను కేటాయించకపోవడం చూస్తుంటే ప్రజాధనాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. తక్షణమే గ్రామంలోని అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లకున్న తాళాలను పగులగొట్టి పేదల చేత ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, మెండె హేమలత, కోట్ల రజిత, వాకిటి లక్ష్మి, బర్మ ముత్యాలు, మట్ట లింగం తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో మరో వ్యక్తికి డెంగ్యూ

*వలిగొండ అగస్ 20 (ప్రభాతవార్త :*

మండలంలోని నాగారం గ్రామంలో డెంగ్యూ వ్యాధితో యువకుడు మృతి చెందిన సంగతి పాఠకులకు విదితమే. బుధవారం మరో వ్యక్తి ఏర్పుల సన్నీ తండ్రి పాండు కు డెంగ్యూ వ్యాధి సోకడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఎంపీడీవో జలంధర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి వీధులను పరిశీలించి బ్లీచింగ్ పౌడర్, చేయించారు. ఆరోగ్య సిబ్బంది హెల్త్ క్యాంప్ నిర్వహించి, గ్రామంలో పర్యటించి ఈ వల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను కలిసి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ఆందోళన చెందవద్దని డెంగ్యూ వ్యాధి సోకకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉందని, ప్రజలంతా పరిసరాలను, వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని సూచించారు.

## జిల్లాలో టాస్ ప్రవేశాలను పెంచాలని కలెక్టర్ ఆదేశాలు

*భువనగిరి రూరల్ ఆగస్టు 20 (ప్రభాతవార్త*

: యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (గివిలీశీ) ప్రవేశాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన ప్రవేశాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి (డీఈవీ) పర్యవేక్షణలో సమర్థవంతమైన యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని అన్నారు. అన్ని వర్గాల వారికి విద్యా అవకాశాలు అందించడంలో, జిల్లాలో అక్షరాస్యత పెంపులో టాస్ ప్రవేశాల విస్తరణ కీలకమని, ముఖ్యంగా పాఠశాల మానేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులకు టాస్ ద్వారా మళ్లీ చదువు కొనసాగించే ప్రత్యేక అవకాశం లభిస్తుందని తెలిపారు.

## ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 20 (ప్రభాతవార్త):*

వానాకాలం పంటకు సరిపడ యూరియా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం ఆత్మకూరు(ఎం ) మండలంలోని ఫర్టిలైజర్ షాపులు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన గ్రోమోర్ దుకాణంలో ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువుల మందులు, విత్తనాలు ధరల పట్టికలో ధరలు రాయాలని, రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు. షాప్ యజమాని రేట్లు ఎక్కువకి ఇస్తున్నడా, తక్కువకి ఇస్తున్నారా అని ఆరా తీశారు. నానో యూరియా సరఫరా చేస్తున్నారా, గతంలో నానో యూరియా వాడిన రైతులు ఉంటే వాళ్ళతో మాట్లాడి నానో యూరియా పంటలకి వాడటం వలన జరిగే లాభాన్ని మిగతా రైతులకు అర్థం అయ్యేలా ప్రచారం చేయించాలి అన్నారు. నానో యూరియా యొక్క ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. వాన కాలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్స్, పాములు కూడా ఏమైనా కరిచినపుడు వేయాల్సిన యాంటి వెనమ్ లాంటి ఇంజెక్షన్స్ ఉన్నాయా అని లేకుంటే వెంటనే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గత నెలలో ఈ మండలం పరిధిలో ఎన్ని ఈడిడి లు ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని డెలివరీలు అయ్యాయని, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎన్ని అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ



*బీబీనగర్, ఆగస్టు 20 (ప్రభాతవార్త):*

దేశంలోని యావత్ యువతకు స్ఫూర్తి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలర్పించిన నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను దూదించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేసి కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారని, టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల కోసం యువత పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, బీబీనగర్ మండల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ ముత్యాలు,రాళ్ల బండి వెంకటేష్, వి. సుధాకర్, రాల బండి మహేష్, సామ మల్లారెడ్డి, బుర్రి సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల సదానంద గౌడ్, పంజాల ప్రదీప్ గౌడ్, ఎండి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కులో స్థానికులకు ఉపాధి కల్పించాలి



*బీబీనగర్, ఆగస్టు 20 (ప్రభాతవార్త*

:మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్పత్తిని ప్రారంభించిన యాజమాన్యాలు స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పార్కును పరిశీలించిన అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక రాయరావుపేటతో పాటు చుట్టూత ఉన్న గ్రామాలకు సంబంధించిన యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి తక్కువ వేతనాలతో పని చేయించుకుంటూ స్థానికంగా ఉన్నటువంటి యువతకు ఉపాధి కల్పించడంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న మొండి వైఖరిని వీడాలని అన్నారు. వెనుకబడ్డ ఈ ప్రాంతంలో ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాయరావుపేటలో ప్రభుత్వ భూమిని పరిశ్రమల యాజమాన్యాలకు కేటాయించిందని, అదేవిధంగా అనేక రకాలుగా సబ్సిడీలు, రాయితీలు పొందినటువంటి యాజమాన్యాలు ఇక్కడ ఉన్నటువంటి స్థానిక యువతకు ఉపాధి కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారు వెంటనే జోక్యం చేసుకొని నిబంధనల ప్రకారం స్థానిక పరిశ్రమలో స్థానికులకు 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించేటట్టుగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అందేటట్లు సంబంధిత కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, చినాల స్వప్న, చినాల మమత, ఎల్లమ్మ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

*మిర్యాలగూడ. ఆగస్టు 20 ప్రభాతవార్త:*

జిల్లాలో డిమాండ్ కనుగుణంగా యూరియా సప్లై ఉందని యూరియా కి ఎలాంటి కొరత లేదని, యూరియా పంపిణీలో వ్యవసాయ అధికారులు పారదర్శకతను పాటించి వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియాని విక్రయించి ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డపేరు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ లతో డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రాత్రి జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దానిని ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు అవసరాన్ని బట్టి కేటాయించడం జరిగిందని, యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్,వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయ సహకారంతో ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ అధికారులు యూరియా సక్రమ పంపిణీ పై దృష్టి పెట్టి అవసరం ఉన్న రైతులకు మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. యూరియాని పెద్ద రైతులు అనవసరంగా నిలువ ఉంచుకోవద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలన్నారు. యూరియా సక్రమ పంపిణీలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ముఖ్యంగా అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వాడపల్లి వద్ద పటిష్టమైన నిఘా పెట్టి యూరియాని ఇతర ప్రాంతాలకు తరలించకుండా చూడాలని సబ్



కలెక్టర్ నారాయణన్ అమిత్ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) జె శ్రీనివాస్ ను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్లు సైతం ఎప్పటికప్పుడు ఎరువుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాల్లో ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ కు 19,500 మెట్రిక్ టన్నుల అవసరం కాగా ఇప్పటివరకు 14,000 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా అవసరం ఉన్న యూరియా తదితర వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్. తాసిల్దార్ సురేష్ కుమార్. ఎంపీడీవో శేషగిరి శర్మ. వ్యవసాయ అధికారులు రుసింద్రమని.సరిత తదితరులు పాల్గొన్నారు.




## ఉన్నత విద్యవలన మెరుగైన ఫలితాలు



*మాడుగులపల్లి, ఆగస్టు 20ప్రభాతవార్త*

మండలంలోని గంధ్రవాని గూడెం గ్రామానికి చెందిన, కొంతం సత్యనారాయణ రెడ్డి, కళావతి దంపతుల కుమారుడు కొంతం తేజకుమార్ రెడ్డి ఇటీవల అనురాగ్ యూనివర్సిటీ లో ఫార్మసి లో,ఫార్మసూటికల్ విభాగం లో,(పి ఎచ్ డి) డాక్టరేట్ పొందిన సందర్భంగా, విషయం తెలిసిన మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, గంధ్రవాని గూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## దార్శనికమహా నాయకుడు రాజీవ్ గాంధీ

*మిర్యాలగూడ. ఆగస్టు 20 ప్రభాతవార్త*

ముందు చూపు కలిగిన దార్శనిక మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం రౌండ్ వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే చర్యల్లో భాగంగా 1986లో జవహర్ నవోదయా విద్యాలయాలను స్థాపించిన గొప్ప నాయకుడని, సైన్స్ అండ్ టెక్నాలజీని ఆవశ్యకత గుర్తించి సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన విజన్ ఉన్న నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్



నాయకులు చిరుమరి కృష్ణయ్య. గాయం ఉపేందర్ రెడ్డి. చిలుకూరి బాలు. మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి. రామకృష్ణ. జానీ.25. 47 వార్డు ఇంచార్జ్ లు గోదాల జానకిరామ్ రెడ్డి. ఎం ఏ అలీమ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్. నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన కడారి అనుకరణ

*మిర్యాలగూడ. ఆగస్టు 20 ప్రభాతవార్త*




పట్టణం లోని బంగారుగడ్డ కాలనీకి చెందిన కడారి అనుకరణకు డాక్టరేట్ పట్టా లభించినట్లు బుధవారం తెలిపారు. ఉస్మానియా యూనివ ర్సిటీ 84వ కాన్వకేషన్లో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సర్ కుమార్ చేతుల మీదుగా ఆమె పి హెచ్ డి పట్టా అందుకున్నట్లు తెలిపారు. మ్యాథమెటికల్ ఆటిట్యూడ్ అండ్ ప్రాబ్లం సాల్వింగ్ ఎబిలిటీ ఎమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ప్రొఫెసర్ సునీత పర్యవేక్షణలో ఆమె చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందినట్లు కడారి అనుకరణ పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించిన ఆమెను పలువురు అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం

*మోతె, ఆగస్టు 21 ప్రభాతవార్త*

..మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామపంచాయతీ కార్మికుడు పొదపంగి లక్ష్మీ నారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం జరిగిన దశదిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు పాల్గొని సంతాపం తెలిపారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని, కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించినా ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల గ్రామపంచాయతీ కార్మికులు లక్ష్మీ నారాయణ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం, పంచాయతీ కార్యదర్శులు రూ.10 వేల సాయం అందించారు.



ఈ మొత్తాన్ని ఎంపీడీవో ఆంజనేయులు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

*.మోతె, ఆగస్టు 21 ప్రభాతవార్త*



..మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, ఏ ఐ యు డబ్ల్యూ ఈసి కేసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దోసపాటి చిరంజీవి, నిమ్మరబోయిన మల్లయ్య, పుల్లయ్య, ఇండ్ల పరుశురాములు, బొడ్డు సోములు, చల్ల యల్లయ్య, తురక వీరస్వామి, దోసపాటి క్రాంతి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త*

పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నందు అవగాహన కల్పించిన పోలీసులు.గుండేపురి గ్రామంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నందు సిఐ, ఎస్సై హాజరై సామాజిక అంశాలపై పై ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమం నందు ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా బుధవారం నాడు ఈ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేర్వాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీదేళ్ల లో రెండు డెంగ్యూ కేసులు నమోదు

*పెన్ పహాడ్, ఆగస్టు 20( ప్రభాత వార్త )*

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి . చీదేళ్ల గ్రామానికి చెందిన 35 సంవత్సరాల ఒక పురుషుడు, 17 సంవత్సరాల ఒక బాలిక డెంగ్యూ బారినపడినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరికి జ్వరం వచ్చింది ఎంతకీ తగ్గకపోవడంతో డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ నిర్ధారణ అయింది. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఎంపీడీవో జానయ్య గ్రామంలోని కాలనీలలో . పారిశుద్ధ్య పనులు, క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ బారిన పడకుండా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశా వర్కర్లు, పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ

*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా వుంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందజేసిన మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచిన కార్మికులు వర్షంలో తడిసి జ్వరం బారినపడకూడదని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శోభ, వార్డు ఆఫీసర్లు,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బహుజన పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 20, ప్రభాత వార్త :*

బహుజనుల హక్కుల కోసం పోరా డిన గొప్ప వీరుడు, యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఐఎన్టీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్,మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీ రు మల్లికార్జునరావు లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని మటన్ మార్కెట్ సెంటర్ వద్ద, గౌడ బజార్లో గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని గౌడ



సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మొగల్ రాజులను గడగడలాడించిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహవిష్కరణ కు సహకరిస్తామని ఈ సందర్భం గా తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు షైక్ సైదా, కోలా మట్ట య్య, బంటు సైదులు, బత్తిని సత్యనారాయణ, కోడి ఉపేందర్, మేకపోతుల వీరబాబు, కుక్కడపు నరేష్, కారింగుల వెంకటేశ్వర్లు, బాలబోయిన సత్యనారాయణ, దొంత గాని సత్యనారాయణ, బత్తిని నాగ రాజు, సైదులు గౌడ్, కోలా మల్లేష్, పలువురు గీత కార్మికులు నాయకు లు పాల్గొన్నారు.




## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



*నేరేడుచర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం నేరేడుచర్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మాజీ మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నక్క రమాదేవి, మాజీ కౌన్సి లర్ షేక్ బాషా, చెరువు సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్య, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం కృష్ణారెడ్డి, పారేపల్లి సత్యనారాయణ, రాచకొండ అజయ్, కొణతం రాంరెడ్డి, చింతమల్ల సైదులు, నాగు నాయక్, మామిడి వెంకటేశ్వర్లు, శీను, ఒగ్గు సతీష్, తదితరులు పాల్గొన్నారు

## మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కర



*నేరేడుచర్ల ఆగస్టు 20 ప్రభాతవా*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చలో హైదరాబాద్ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం ఇందిరాపార్కు వద్ద జరుగు మహాధర్నా ను విజయవంతం చేయాలని బుధవారం వాల్ పోస్టర్ నుఆవిష్కరించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి పి ఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి లుమాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును అమలు చేయాలని కోరారు, సెప్టెంబర్ ఒకటిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాలో సిపిఎస్ ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జూకూరి శ్రీనివాస్ మండల మహిళా కార్యదర్శి వి నాగవాణి పాఠశాల ఉపాధ్యాయులు జి శ్రీదేవి ఎన్ విజయకుమార్ పి సంధ్యారాణి ఎస్.కె నూర్జహాన్ సైదాబీ బి శ్రీనివాస్ బి స్వాతి రాములు నెల్సన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కంపోస్ట్ ఎరువు తయారీ పై అవగాహ

*నేరేడుచర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 80 వ రోజు బుదవారం 10వ వార్డులోని చింతలబజార్ నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారీ పై అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు సూచించారు,చింతలబజార్ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల సిఐజిగ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను. ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, 10వ వార్డులోని మున్సిపాలిటీ రోడ్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సంఘంసభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఉత్తమ మున్సిపల్ సిబ్బంది వెంకట్ కు సన్మానం

*నేరేడుచర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలో పారిశుద్ధ సిబ్బంది గా పనిచేస్తున్న బుర్రి వెంకట్ ఉత్తమ సిబ్బంది గాఎంపికై స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా బుధవారం సాయంత్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న బుర్రి వెంకన్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడం పట్ల లయన్స్ క్లబ్ ఘనంగ సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి క్లబ్ జాన్ చైర్మన్ లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కిత కనకారావు మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, సభ్యులు లాయర్ విశ్వనాథం, శ్రీనివాసరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటీశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు సామాజిక నైతిక విలువలు పెంపొందించుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :*

విద్యార్థులు చదువుతోపాటు నైతిక సామాజిక విలువలు పెంపొందించుకోవాలని ఎంపీడీఓ లావణ్య, ఎం ఈ ఓ భూక్య సైదా నాయక్, హరిత ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శా ల లో హరిత ఫౌండేషన్ మై వాయిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన మండల స్థాయి డిబేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు అత్యున్న త లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన పోటీల్లో లింగ గిరి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి యశ్వంత్ ప్రథమ బహుమతి, పట్టణ జెడ్పిహె చ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని జి. మోనిక ద్వితీయ బహుమతి, జెడ్పి హెచ్ఎస్ కరకాయలగూడెం విద్యార్థిని యశ్విత తృతీయ బహుమతి గెలు పొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమ తుల తో పాటు పోటీలో పాల్గొన్న విద్యార్థులకు మేమేంటో లు, పుస్తకా లు అందించారు. అలాగే హరిత ఫౌండేషన్ సంస్థ బెస్ట్ టీచర్ గా ఆర్. అన్వేష్ సాంఘిక శాస్త్రం స్కూల్ అసి స్టెంట్ టీచర్ ఆర్ అన్వేష్ ను శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో హరిత ఫౌండేషన్ ప్రతినిధులు వివిధ పాఠశాలల ఉపా ధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## దేశంలో టెక్నాలజీని అభివృద్ధి చేసిన రాజీవ్ గాంధీ

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 20, ప్రభాత వార్త :*



భారతదేశ ప్రధానిగా పనిచేసిన కాలంలో దేశంలో టెక్నాలజీ టెలిక మ్యూనికేషన్ రంగాలను అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయ కులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అనేక రంగాలను అభివృద్ధి చేసి అనేక దేశాలతో స్నేహ సంబంధాలను మెరు గుపరిచిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అన్నారు. ఓటు హక్కు వయసు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరా లకు తగ్గించిన ప్రధాని రాజీవ్ గాంధీ నే నన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, దొంగరి వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగ న్న గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,గల్లా వెంకటేశ్వ ర్లు ఎండి అజీజ్ పాషా, మన్సూర్ అలీ, సైదా మేస్త్రి, కోలపుడి యోహాన్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, ఐల వెంకన్న గౌడ్, కుక్కడపు మహేష్ గౌడ్ అబ్దుల్ మజీద్, కోల మట్ట య్య, అమర్నాథ్ రెడ్డి, బచ్చు రామారావు, తేజావత్ సైదులు నాయక్, బెల్లంకొండ గురవయ్య, గంజి శివ ముషం సత్యనా రాయణ బొడ్డు గోవింద రావు, సమ్మెట సుబ్బరాజు మేళ్ల చెరువు ముక్కంటి, కోడి ఉపేంద ర్ యాదవ్, కస్తాల దిల్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు



## జాతిపిత విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*నేరేడుచర్ల ఆగస్ట్ 20 ప్రభాతవార్త*



నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి పట్టణంలో గాంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు బుధవారం కోరారు, జాతిపిత విగ్రహాన్ని ధ్వంసం చేయడం అప్రజస్వామికమని, సత్యం ధర్మం అహింస అయుధాలుగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాపు దాస్య శంఖల నుండి భారతమాతను చెరవిడిపించి భారతస్వాతంత్రాన్ని తెచ్చిన మహాత్మా గాంధి విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేయడమేనని విచారణ వ్యక్తం చేశారు, ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొనిఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని కోరారు

## ఈనెల 22, 23న మండల స్థాయి క్రీడా పోటీలు

*నేరేడుచర్ల ఆగస్ట్ 20 ప్రభాతవార్త*

ఈనెల 22, 23 తేదీలలోఎస్ జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడల ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఎస్ జి ఎఫ్ ఐ కార్యదర్శి పి డి యాదగిరి లు బుధవారం తెలిపారు, అండర్ 14,అండర్ 17 బాలికలకు 22న అండర్ 14 అండర్ 17 బాలురకు 23 న కబడ్డీ,వాలీబాల్ కోకో ల నందు పోటీలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు, అండర్ 14 కు 1 జనవరి 2012 తర్వాత జన్మించిన వారు అర్హులని, అండర్ 17 కు 1 జనవరి 2009 తర్వాత జన్మించిన వారు అర్హుల ని పేర్కొన్నారు, ఈ క్రీడలు పాఠశాలలప్రధానోపాధ్యాయుల సహకారంతో పాఠశాలల పీడీలు ఏసు పాదం అశోక్ శ్రీనివాస్ లతొపాటు పీఈటీలు నిర్వహిస్తారని తెలిపారు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక

*చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 20:*

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి రాకేష్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు సమక్షంలో నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రాకేష్ కు నియామక పత్రం అందజేశారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవదములు తెలిపారు.

## వాస్తు లేదని పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేత

**యాదగిరిగుట్ట ఆగస్టు 20 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో వాస్తులేదన్న సాకుతో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్ అక్రమంగా కూల్చివేశారు. గత 30 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రహరీ గోడను విద్యా కమిటీ తీర్మానం లేకుండా, ప్రధానోపాధ్యాయుడు, విద్యాశాఖ అనుమతులు లేకుండానే ప్రహరీ గోడను కూల్చివేయడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలకు తూర్పు భాగంలో గల ప్రహరీని అక్రమంగా తొలగించడంతో పాఠశాల ఆవరణంలోకి విషపూరితపాములు, కీటకాలు రావడంతో విద్యార్థులు భయాందోళనకు గురువుతున్నారని ఆ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రహరీని పునరుద్ధరించి, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కూల్చివేసిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ ప్రభుత్వ పాఠశాల



ప్రహరీ గోడను కూల్చివేసిన మాజీ సర్పంచూ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గడ్డమీద రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గడ్డమిది రవీందర్ గౌడ్, సిసా మనోహర్ గౌడ్, చెంద సత్యనారాయణ, సీసా రమేష్, గుండ్లపల్లి వెంకటేష్, మెడిగా గణేష్, గుజ్జ బలరాం, వేముల సత్యనారాయణ, సీసా వేణు, తదితరులు పాల్గొన్నారు.




## నానో యూరియా పై అవగాహన సదస్సు

**తుర్కపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదిక నందు బుధవారం నానోయూరియా పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ లు జెస్సి, తిరుమలరావు మాట్లాడుతూ నానో యూరియా అర లీటరు ఒక ఎకరాకు పై బాటుగా వేసుకోవాలని తెలిపారు. నానో యూరియా వాడకం ద్వారా రసాయన ఎరువులు వాడడం తగ్గించి రైతులకు ఆదాయం పెంచుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని, అధిక దిగుబడి పొందుటకు తోడ్పడుతుందని అన్నారు. నానో యూరియాలతో నిల్వ రవాణా చేయటం కూడా సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుర్రాల కనకరాజు, జక్కుల వెంకటేశం, బిట్ట లక్ష్మీనరసింహారెడ్డి, బిట్ల సత్తిరెడ్డి, కొంతం వెంకటేశం, ఐలయ్య పాల్గొన్నారు.

## పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

**తుర్కపల్లి, ఆగస్ట్ 20 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ రామాలయం పక్కన పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాన్ని విగ్రహ దాత కోలసుగుణమ్మ ఆంజనేయులు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ పాండురంగ ఆశ్రమ వేద పండితుల ఆధ్వర్యంలో బుధవారం వరుణనయానం, కలశ స్థాపన, అఖండ దీపారాధన, గణపతిపూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ వరణము, సర్వతోభద్ర మండలం, వాస్తు మండలం, మాతృకో మండల స్థాపనం, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం, షోడషోపచార పూజ, హారతి, ఆంజనేయస్వామి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు, సాయంకాలపూజ, ఆవనం, షయ్యాదివాస కార్యక్రమాలనునిర్వహించారు. గురువారం రోజున స్థాపిత దేవత హవనం, మూల మంత్ర జపం, కుంభాభిషేకం, గర్భసంస్కారం, యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల గోపాల శర్మ, అప్పల రాధాపతి శర్మ, అప్పాల భవానంద శర్మ, గోపరాజు సత్యం, గోపరాజు ప్రణయ్, గోపరాజు ప్రణీత్, రఘు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ విశ్వనాథ్ కు బ్రెస్ట్ క్యాన్సర్ పరిశోధనపై డాక్టరేట్

**తుర్కపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



బ్రెస్ట్ క్యాన్సర్ చికిత్సలో నూతన మార్గాలను అన్వేషిస్తూ విశ్లేషణాత్మక పరిశోధనలు చేసిన డాక్టర్ విశ్వనాథ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ బిరుదు లభించింది. ఫార్మసీ, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాల్లో ఆయన చేసిన సాంకేతిక, సుస్థిర పరిశోధనలకు గుర్తింపు వచ్చినది. ఈ గొప్ప పరిశోధనకు గుర్తింపుగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ న్యూఢిల్లీ నుండి సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అవార్డు కూడా ఆయనకు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్రగుంట విశ్వనాథ్ మాట్లాడుతూ ఈ విజయాన్ని నా తల్లిదండ్రులు, గురువులు, పరిశోధన మార్గదర్శకులు, స్నేహితుల మద్దతు వల్ల సాధించగలిగానని అన్నారు. తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువులు చదువుకొని ఇంతటి ఘనత సాధించినందుకు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## రాజాపేటలో మృతుల కుటుంబాలకు జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజాపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



రాజాపేట పట్టణ కేంద్రంలో మృతుల కుటుంబాలకు బుధవారం జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు ఆర్థికసాయం అందించి పరామర్శించారు. ఎస్సీ కాలనీలో పేదోళ్ల లచ్చమ్మ చెందగా కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (162వ) 5000 ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమం లో చెలమనపల్లి లక్ష్మణ్, చింతం వేణు, ఎక్కలదేవి శ్రీహరి, కోయ ఉపేందర్, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, పేద్దోళ్ల కర్ణాకర్, కోయ కనుకయ్య, రాంగాళ్ల బాబు, సిరివంగా కుమార్, ఐరెని పరుశురం, కోయ బాబు, కోయ జహంగీర్, కోయ హరి నద్, వాసులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. పెంట రామకృష్ణ మృతి చెందగా కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (163వ) 5000 ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమం లో చెలమనపల్లి లక్ష్మణ్, ఎక్కలదేవి శ్రీహరి, చింతం వేణు, బిర్రు శ్యామ్, కోయ మధు, శ్యామల రాజు, వెంకటేష్, స్వర్గం బాలకిషన్, పెంట హరికృష్ణ, కాలనీ వాసులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**మోటకొండూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణంలో జాప్యం చేయొద్దని ఎప్పటి కప్పుడు అధికారులు ఇళ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులు ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన



ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని బిల్లులు పొందాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్, ఎంపీడీవో ఇందిరా, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, హౌసింగ్ఏఈ రవిచంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై అశోక్

**మోటకొండూర్ ఆగస్టు 20 ప్రభాతవార్త:**

సైబర్ నేరాలపై విద్యార్థినీ, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై అశోక్ విద్యార్థులకు సూచించారు. మండ ల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రా మంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతు న్నటువంటి విద్యార్థిని, విద్యార్థు లకు బుధవారం సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రధాన శత్రువుగా ఫోన్ మారిందన్నారు విద్యార్థులు ఫోన్లో ఆటలాడు తుంటారని, యూట్యూబ్లో చూస్తుంటారు ఇలాంటి సమయంలో అపరిచిత వ్యక్తుల నుండి ఏదో ఒక లింకు వస్తూ ఉంటాయి వాటిని ఓపెన్ చేస్తే బ్యాంకులో నగదు మొత్తం మాయం అవుతుంటాయని తెలి పారు అంతే కాకుండా విద్యార్థిని, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల నుండి ఇలాంటి మెసేజ్ లు వచ్చిన రిప్లై చేయొద్దని, లింకులు కూడా ఓపెన్ చేయొద్దని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

**తుర్కపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ గుండెబోయిన కృష్ణమూర్తి యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ సమస్య ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఐదు లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేశారని అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూష రాణి, ఉపాధ్యాయులు మహేష్, స్వామి, కవిత, సుభాషిని గ్రామస్తులు గుండెబోయిన కొమరయ్య, కోట బిక్షపతి, బొడ్డు బాల నరసింహ, గుంటి బాల మల్లేష్, గుంటి గణేష్, గుండెబోయిన మహేష్, మల్లెబోయిన కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

**రాజాపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



రైతులకు యూరియా వెంటనే అందుబాటులో ఉంచాలని రైతు బూరుగు శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం రాజాపేట విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియా పంపించినప్పటికీ యూరియా బ్లాక్మార్కెట్ తరలించి సరైన ప్రణాళిక లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని, సకాలంలో పంటలకు యూరియా వెయ్యకపోతే పంట దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున వెంటనే అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు అనేక వ్యయప్రయాసాలు పడి పంటలు పండిస్తుంటే దానికి సరిపడా ఎరువులు అందించలేని రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవగాంధీ జయంతి

*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు తీసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతివారికి ఓటు హక్కు కల్పించిన ఏకైక వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు అలాంటి మహనీయుని అడుగుజాడలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నడవాలని వారు చెప్పారు ఈ కార్యక్రమం లో తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు హఫీజ్,వేణురావు,ప్రెస్ ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న, గుగులోత్ సుధాకర్, బిచ్చు నాయక్, కౌన్సిలర్ భాస్కర్, మాజీ ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాధరబోయిన లింగయ్య,కన్నబోయిన మల్లయ్య,బోయపల్లి కిషన్,దొంతరాబోయిన నర్సింహా,రాము గౌడ్,దాచేపల్లి వెంకన్న,చింతకాయల సుధాకర్, పస్తం బిక్షం,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమారపు వెంకటేష్,రెడ్డమ్మ బోయిన గణేష్ గద్దల అనుదీప్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

*..తుంగతుర్తి. ఆగస్టు 20. ప్రభాతవార్త.*



సొంత ఇంటికలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు.పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం దశలవారీగా నెరవేరుస్తుందని ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు.నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే కుటుంబాలు బాగుంటాయని అన్నారు.రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ బేస్మెంట్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు,లెంటల్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఈ విధంగా మొత్తంగా ప్రతి ఇంటికి ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక, ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని తెలియజేస్తూ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నిలువ నీడ లేని మాకు..ఇందిరమ్మ ఇళ్ల ద్వారా మాకు మా సొంత ఇంటి కలలు నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, కార్యదర్శి నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, పోలేపాక రామచంద్రు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్, మాజీ సర్పంచ్ తొట్ల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, లింగంపల్లి హనుమంతు, లింగంపల్లి శ్రీను, గుండగాని రమేష్, దాసరి మధు, గోపీచంద్,లక్ష్మీ ్మ నర్సు, అవిలయ్య, కొమిరెల్లి, వెంకన్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితిని జరుపుకోవాలి

*తుంగతుర్తి . ఆగస్టు 20ప్రభాతవార్త.*

చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ నరసింహారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వినాయక చవితి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ వినాయకుని మంటపాలు వేసుకునేవారు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ వినాయక చవితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీలకు అవగాహన సదస్సు

*సూర్యాపేట, ఆగస్టు20, ప్రభాతవార్త:*

పట్టణ పోలీసుల అధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ శాంతి సమావేశం ఉత్సవ కమిటీ సభ్యులకు గణేష్ ఉత్సవాల అవగాహన సదస్సు నిర్వహించి సూర్యాపేట డివిజన్ డిఎస్పి, ప్రసన్న కుమార్, ఆర్డీవో వేణుమాధవ్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత , శాంతి పరిరక్షణకు సంబంధించి ఈరోజు సూర్యాపేట పట్టణ కేంద్రంలో గల రవి మహల్ పంక్షన్ హాల్ నందు సూర్యాపేట పట్టణ, సూర్యాపేట రూరల్ పరిసర ప్రాంత గణేష్ ఉత్సవ కమిటీలకు అవగాహన సదస్సు నిర్వహించబడింది అన్ని శాఖలతో పోలీస్ సిబ్బంది సమన్వయంగా పనిచేస్తామని సూచించారు..

## అబార్షన్ చేయడంతో గర్భిణీ మృతి

**కేసు నమోదుఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

*తుంగతుర్తి/సూర్యాపేట. ఆగస్టు 20. ప్రభాతవార్తుంగతుర్తి*

మండల కేంద్రంలో ఇటీవల సూర్యాపేట జిల్లాలోని సంచలనం కలిగించిన 26 ఏళ్ల గర్భిణీ మహిళ ఆర్ఎంపీ డాక్టర్ అబార్షన్ చేయడంతో మృతి చెందిన సంఘటన లో ఏడుగురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి. సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు లింగనిర్ధారణ పరీక్ష నేరము అర్హత లేకుండా వైద్యం చేయడం మరో నేరము వైద్య చట్టాల ప్రకారం ముందస్తు లింగనిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి హెచ్చరించారు. కడుపులో ఉన్నది ఆడబిడ్డ మగ బిడ్డ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయించి ఆడబిడ్డ అని తేలడంతో తుంగతుర్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ క్లినిక్ నందు అబార్షన్ చేయగా మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నది అని ఇది చట్టరీత్యా నేరమని అన్నారు.మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను తన భార్య కు కడుపునొప్పి రాగా తుంగతుర్తి సాయి బాలాజీ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకురాగా ప్రైవేట్ డాక్టర్ పరీక్షలు చేసి బిడ్డ అడ్డం తిరిగిందని వైద్యం చేయగా తీవ్రంగా అస్వస్థత గురి అయి నదని తన భార్య విజిత పరిస్థితి విషమించడంతో ఖమ్మం తీసుకువెళ్లాలని ప్రైవేట్ డాక్టర్ బండి శ్రీనివాస్ సూచించాడని అయినప్పటికీ తన భార్య చనిపోయిందని మృతురాలి భర్త ఫిర్యాదు చేశాడని డిఎస్పీ తెలిపారు. ఈ మేరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని అనంతరం జరిగిన సంఘటనపై పూర్తి విచారణ జరిపామని తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాసును విచారించగా మృతురాలి భర్త మూడవసారి కూడా ఆడబిడ్డ ఉన్నదని అబార్షన్ చేయాలని తన హాస్పిటల్ కి వచ్చారని తెలిపారు. అబార్షన్ చేసే క్రమంలో అధిక రక్తస్రావం కావడం వల్ల ఖమ్మం తీసుకువెళ్లగా చనిపోయిందని ప్రైవేట్ డాక్టర్ శ్రీనివాస్ ను విచారించగా తమ దర్యాప్తులో తెలిపినట్లు డిఎస్పీ తెలిపారు. కాగా కేసును తుంగతుర్తి సీఐ న ర సి ం హ ా రా వు ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారని 108/25 నేరం




సంఖ్య ప్రకారము భారతీయ న్యాయ సంహిత మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ సెక్షన్ 23, సెక్షన్ 3, మరియు ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నటల్ డయాగ్నస్టిక్స్ టెక్నిక్స్ చట్టం 1994 ప్రకారం దర్యాప్తు చేయడం జరిగిందని ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు .తమ దర్యాప్తులో నేరం జరిగిన విధానాన్ని డీఎస్పీ తెలిపారు. మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను భార్య విజితలకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని మూడవసారి గర్భం దాల్చడంతో గర్భంలో ఉన్నది ఆడ మగ తెలియడం కోసం ఖమ్మం పట్టణంలోని పోలంపల్లి కల్పన నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేయించి ఆడపిల్ల అని తెలుసుకోవడం జరిగినట్లు తెలిపారు. స్కానింగ్ చేయించడానికి ఖమ్మం పట్టణానికి చెందిన తుమ్మచెర్ల అరుణ అనే నర్స్ వీరికి సహకరించినట్లు తెలిపారు .అలాగే ఖమ్మం పట్టణానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ సోంపేట అశోక్ స్కానింగ్ పరికరంతో కడుపులో ఉన్నది ఆడ మగ అని నిర్ధారించడం జరిగిందని సోంపేట అశోక్ కు లింగ నిర్ధారణ పరీక్ష చేయడానికి పులి వీరభద్రరావు అనే అతను స్కానర్లు సమకూర్చినట్లు తమ దర్యాప్తులో గుర్తించడం జరిగిందని తెలిపారు.గర్భంలో ఉన్నది ఆడ మగ అని తెలపడం చట్టరీత్యా నేరమని డీఎస్పీ అన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కేసును విచారణ చేసి ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్ చేసిన దీనికి సహకరించిన ఏడుగురు నిందితులను గుర్తించి బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు.




## ఘనంగా అంజన్న వర్ధంతి

*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త.*



కారుపోతుల అంజన్న స్మారక కమిటి మరియు ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో అంజన్న 30వ వర్ధంతి సందర్భంగా తాటిపాముల గ్రామంలో వారి యొక్క స్థూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం మరియు అదే విధంగా అక్షరాస్యత ఉద్యమ రథసారథి ప్రజానాట్యమండలి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వారి ఆధ్వర్యంలో 5000 మంది కళాకారులను తయారు చేసిన ఘనత కారుపోతుల అంజన్నది ప్రజా కళలకు వన్నెలద్దిన అంజన్న మరణం ప్రజా కళలకు తీరని లోటు అన్నారు అక్షర కళయాత్ర టీం మేనేజింగ్ డైరెక్టర్ గా పనిచేసి దేశవ్యాప్తంగా అనేక ప్రదర్శనల్లో పాల్గొన్న కళసారధి కారుపోతుల అంజన్న ప్రజల బాధలను పాటలుగా మలిచి పోరు బాటను నడిపించిన గొప్ప వ్యక్తి కారుపోతుల అంజన్న అని గుర్తు చేశారు.కార్యక్రమంలో అంజన్న సతీమణి కారుపోతుల పద్మ,తిరుమలగిరి మండల మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య,తుంగతుర్తి మండల మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య,చివ్వెంల మండల మాజీ ఎంపీపీ జోగునూరి కరుణ,సుందర్,వీరన్న,విరపాపయ్య,జంపాల మల్లయ్య, కందుకూరు కాంతయ్య గర్దాస్ చంద్రనారి,పులిమామిడి యాదగిరి,పులిమామిడి మల్లేష్, భూపతి నారాయణ,కందుకూరి ప్రవీణ్,దయా యాదవ్,ఎర్ర యాదగిరి,నాయిని కృష్ణ,కాకర్ల రమేష్,భూపతి కొమరయ్య,పొట్టి ఎల్లయ్య, కోడిదల మల్లయ్య, రాంపల్లి వెంకటయ్య,కోలా యాదగిరి,నక్క లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ.

*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలో స్థానిక మూడు ఫర్టిలైజర్ షాపులలో మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, తిరుమల ఫెర్టిలైజర్ షాప్ మరియు వాసవి ట్రేడర్స్ యూరియా నిలువల గురించి తుంగతుర్తి ఏ డి ఏ ఎల్ రమేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఆయన వెంట నాగారం సిఐ నాగేశ్వరరావు మరియు తిరుమలగిరి మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ తిరుమలగిరి మండల తాసిల్దార్ హరి ప్రసాద్ స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు , మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటరెడ్డి ఫెర్టిలైజర్ షాప్ లో యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో ఫుడ్ ఫెస్టివల్

*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త.*



వంద రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ మాట్లాడుతూ మెప్మా సంక్షేమం కొరకు మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు, వీధి వ్యాపారులు తయారు చేసే వివిద రకాల ఉత్పత్తులను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని, మహిళా సంఘాలు బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంసి రేణుక, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారసింహుని క్షేత్రంలో 'బదిలీ' బహిరంగ రహస్యం

**ఈఓ నిశ్శబ్దం వెనుక ఉన్న మర్మమేంటి..?**
**బదిలీ అయినా రిలీవ్ కాని సూపరిండెంట్:**

*భువనగిరి, ఆగష్టు 20ప్రభాతవార్త :*

తెలంగాణ తిరుమలగా పేరొందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం యాదగిరిగుట్టలో అధికారి బదిలీ బహిరంగ రహస్యం ఆలస్యంగా వెలుగుచూస్తోంది. ఆలయంలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజన్ బాబుకు వేములవాడ దేవస్థానానికి బదిలీ అయ్యి 20 రోజులు గడుస్తున్నా, ఇప్పటికి ఆయనను రిలీవ్ చేయకపోవడం భక్తుల మధ్య, ఉద్యోగుల్లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారింది.ఇది ఇలా ఉంటే తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ మరోసారి కీలక మార్పులు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిదేవస్థానంలోసూపరింటెండెంట్‌గా డిప్యూటేషన్‌లో పని చేస్తున్న ఎం. రాజన్ బాబును విధుల నుండి తప్పించి, ఆయనను రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో తిరిగి హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది.రాజన్ బాబును గతంలో సాధారణ బదిలీల్లో వేములవాడ రాజ రాజేశ్వర స్వామిదేవస్థానానికిపంపించారు.అయితే ఆ తర్వాత ఆయనను డిప్యూటేషన్‌పై యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికితీసుకొచ్చారు.అప్పటినుండి ఆయన డిప్యూటేషన్ బదిలీ వ్యవహారంపై తరచు విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి.తాజాగా ఆయనపై వచ్చిన పలు ఆరోపణలు, పరిపాలనలో తలెత్తిన సమస్యలు కారణంగా ఈ డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రాజన్ బాబు వెంటనే వేములవాడ దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వద్ద రిపోర్ట్ చేయాలంటూ గత నెల 26న రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రంలోనే విధులు నిర్వహిస్తున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.రాజన్ బాబు పదవీకాలంలో దేవస్థానం పరిపాలనలో కొన్ని వివాదాస్పద అంశాలు, ఆరోపణలు తలెత్తాయని, వాటినే దృష్టిలో ఉంచుకొని ఎండోమెంట్స్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం కొనసాగుతుంది.ఈఓ వెంకట్రావు మోనంఎందుకు?ప్రస్తుత యాదగిరిగుట్ట ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్ రావు, బదిలీ ఆర్డర్ ఉన్నప్పటికీ రాజన్ బాబును ఇక్కడే కొనసాగిస్తున్నారు. ఇది నియమావళిని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆలయ ఉద్యోగులే కాకుండా భక్తులు కూడా ప్రశ్నిస్తున్నారు. తాము నిబద్ధతతో విధులు నిర్వహిస్తే, అధికారులకు మాత్రం ప్రత్యేక సహకారం ఎందుకు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కమిషనర్ ఆర్డర్ అమలులో నిరక్ష్యమ్లా..?దేవాదాయ శాఖ కమిషనర్ ద్వారా బదిలీ ఉత్తర్వులు జారీ అయినా, అవి అమలవ్వకుండా ఉంటే ఆ ఉత్తర్వులకు విలువ ఏముంది? ఇది అధికార వ్యవస్థను ప్రశ్నించే అంశమే. కమిషనర్ ఉత్తర్వులపై ఈఓ వెంకట్ రావు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది తేలాల్సిన మూడవ కోణం.ప్రమోషన్ పొందినవారు ఎదురు చూస్తున్నారు..ఇకపోతే ఇప్పటికే ప్రమోషన్ పొందిన పలువురు ఆలయ ఉద్యోగులు, తాము గతంలో పనిచేసిన ఆలయాలకు బదిలీ చేయాలని ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ఈవో కార్యాలయంలో దీనిపై ఎలాంటి చర్యలు కనిపించకపోవడం వల్ల నిరాశ నెలకొంది.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

*భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త :*



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో మూడు రోజులపాటు పారిశుద్ధం పనులకు ,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీవోలు పంచాయతీ సెక్రటరీలు, వైద్య సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణ లో నిరక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. మూడురోజులపాటుఅందుబాటులో ఉండి, గ్రామాలలో పారిశుద్ధం పనులు,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు . గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో వాటర్ నిల్వ ఉన్నచోట ఆ నీటి మొత్తాన్ని పారవేయాలన్నారు. ఓ హెచ్ యస్ ఆర్ ట్యాంకులను నెలలో మూడు సార్లు క్లీన్ చేయాలన్నారు. ట్యాంకులను బ్లీచింగ్, క్లోరినేషన్ తో క్లీన్ చేసి కొత్త నీటిని నింపాలన్నారు. గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామాల్లోడెంగ్యూ ,మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ,ఏఎన్ఎంలు సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. గ్రామాలలో వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్ కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పాఠశాలలో ,అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉంచకుండా ముందుకు ప్రవహించే లా డ్రైన్లను శుభ్రం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు.ఈ జూమ్ మీటింగ్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పనుల జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

*భువనగిరి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

రేపు జిల్లాలో నిర్వహించనున్న పనుల జాతర కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం గ్రామీణ అభివృద్ధి శాఖ రాష్ట్ర కమిషనర్"పనుల జాతర" కార్యక్రమంపై రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో పూర్తయిన పనులను ఈనెల 22న స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించడం జరుగుతుందని అందుకు అవసరమైన ఏర్పాట్లను పక్కా ప్రణాళికతో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేపు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పనుల జాతర కార్యక్రమంలో సిసి రోడ్ల నిర్మాణాలతో పాటు గ్రామపంచాయతీ ,అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణాలకు ,పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణాలకు కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు . .ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలచందర్,, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ డి ఆర్ డి ఓ జి. సురేష్ తోపాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*భువనగిరి రూరల్ ఆగస్టు 20 ప్రభాతవార్త*

:భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ పరిధిలోని చిన్నేరు వాగులో మంగళవారం చేపల వేటకు వెళ్లి ప్రమాదశాత్తు మరణించిన తాజ్ పూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కే జహంగీర్, భువనగిరి పట్టణానికి చెందిన ఎంకర్ల వెంకటేష్ ల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,బిఆర్ ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, పట్టణ మండల ప్రధానకార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓంప్రకాశ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్,పెంట నరసింహ, కేశపట్నం రమేష్, పుట్ట వీరేశ్, చిందం మల్లికార్జున్, ర్యాకల శ్రీనివాస్, బొమ్మరపు సురేష్, వరిగంటి రమేష్ గౌడ్ వరుగంటి వేణు గౌడ్, బొమ్మారపు బాలరాజ్, తాడూరి బిక్షపతి,ఎస్ కే యాకూబ్, రాంపల్లి నాగరాజు, పండుగ కిరణ్, బీట్కూరి బాల్రాజ్,గంజి సందీప్, ఎస్.కె షరీఫ్,బషీర్,భాష పండుగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 20 ప్రభాతవార్త:*



భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి, తాజా మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు తండ శ్రీశైలం, కట్టేకోల హనుమంతు, పంజాల నర్సయ్య, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, దేవరకొండ శ్రీను, ఎద్దు వెంకన్న, రంగ స్వామి, బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, దిగోజు శ్రీను, వెలమకన్నె స్వామి, కొంగరి పరుషరాములు, బద్దుల వెంకన్న, బూడిద శేఖర్, రంగ పరుషరాములు, బొడ శ్రీను, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, తొండల అనిల్, దిగోజు సురేంద్ర చారి, రాచమల్ల ప్రసాద్, మనోహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అరెస్ట్

**రూ.60 వేల లంచం స్వీకరిస్తూ అరెస్ట్**

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గ ప్రసాద్ ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్ట్ యూనిట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ ను, ఒక ప్రైవేట్ వ్యక్తితో కలిసి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు అరెస్టు చేశారు. ఫిర్యాదు దారుడు నుండి రూ.60,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో ఇద్దరిని సీబీఐ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద ఫిర్యాదుదారుడు రెస్టారెంట్ నడుపుతున్నాడు. ఆయన వ్యాపారం నిరాటకంగా కొనసాగించాలంటే ఎలాంటి అడ్డంకులు రాకుండా చూడాలన్న షరతుపై ప్రాజెక్టు డైరెక్టర్ మొదట రూ.1 లక్ష లంచం డిమాండ్ చేశారు. చివరకు చర్చల అనంతరం రూ.60 వేలకే ఒప్పుకున్నాడు. ఆగస్టు 19 న ప్రత్యేకంగా ఉచ్చువేసి నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని హైదరాబాద్, వరంగల్, సదాశివపేట ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి అరెస్ట్ అయిన ఇద్దరినీ కోర్టు ముందు హాజరుపరిచారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

*ఆత్మకూరు(ఎం) ఆగస్టు 20 ప్రభాతవార్త:*

మండలంలోని కొరటికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్ ఎస్ ఫౌండేషన్ లగ్గాల సత్తమ్మ సోమయ్య, శోభ పురుషోత్తం ఆధ్వర్యంలో బుధవారం 52 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా దాతలు లగ్గాల శోభ పురుషోత్తం పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, గౌడ సంఘం అధ్యక్షులు రాగటి యాదగిరి, ఉపాధ్యాయులు చిన్నం స్వామి, రవి కుమార్,శ్రీనివాసా చారి, అనురాధ, వెంకటేష్,ఫౌండేషన్ సభ్యులు లగ్గాల నరహరి, యువకులు కోల సోమేష్, గాడిపల్లి ఉదయ్ కుమార్,రాగటి స్వామి, జోగు లక్ష్మణ్, రాగటి పరుషారాములు, నరేష్, విఘ్నేష్, నరేష్, మధు, సాయి, శేషు గ్రామస్థులు లక్ష్మణ్, అశోక్, వీరస్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొలువును వదిలి.. దర్శకుడిగా మారి

## తొమ్మిదేళ్లుగా ప్రయాణం.. చివరికి విజయం త్వరలో ప్రేక్షకుల ముందుకు అర్జున్ చక్రవర్తి దర్శకుడు జిల్లా వాసి కావడం గర్వకారణం

*మోతె .. ఆగష్టు 21 ప్రభాత వార్త..*

ఐఐటీలో చదివి, లక్షల రూపాయల వేతనంతో ఉద్యోగాన్ని సాధి,ంచినా.. అది తన మ ఎనసుకు నప్పదని వదిలేసి, కలల కోసం కొత్త ప్రయ ాణం మొదలె ట్టారు సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగ ొండకు చెందిన చామ కూరి విక్రాంత్ రుద్ర. తొమ్మిదేళ్ల కృషి తర్వాత దర్శకుడిగా సినీ రంగంలో పరిచయం చే న ు కో వ డా ని కి సిద్ధమవుతున్నారు.



కబడ్డీ క్రీడాకారుడి జీవితాన్ని ఆధారంగా తీసుకొని రూపొందించిన అర్జున్ చక్రవర్తి..తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కొందరు వచ్చిన అవకాశంతో సంతృప్తి చెందితే.. మరికొందరు కలల కోసం సవాళ్లను స్వీకరిస్తారు. అదే కోవకు చెందినవారు విక్రాంత్ రుద్ర. తను ఢిల్లీ ఐఐటీలో చదివారు. అక్కడే నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో గత పదేళ్ల క్రితమే 36లక్షల వేతనంతో ఉద్యోగాన్ని సాధించారు. తనకి ఇష్టమైన సినీ రంగంలో రాణించాలనే తపనతో ఉద్యోగాన్ని వదిలేశారు.కబడ్డీ క్రీడాకారుడి జీవితాన్ని



ఆదర్శంగా..కబడ్డీ క్రీడాకారుడి జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని చిత్రాన్ని రూపొందించారు. కబడ్డీలోని జయాపజయాలు, ప్రేమ కథను మిళితం చేస్తూ "అర్జున్ చక్రవర్తి" సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు విక్రాంత్. అందులో విజయరామరాజును కథానాయకుడిగా తీసుకోవడంతో పాటు సినిమా టీజర్ ను ఇటీవల విడుదల చేశారు. ఈనెల 29న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.

### తొమ్మిదేళ్లుగా శ్రమించి

..ప్రత్యేక శిక్షణ లేకపోయినా పలువురు ప్రముఖ దర్శకుల భారీ సినిమాల చిత్రీకరణను దగ్గరుండి పరిశీలించడం ద్వారా అనుభవం సొంతం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఐఐటీ చదివే రోజుల్లోనే కళాశాల థియేటర్లలో రచన, దర్శకత్వం చేస్తూ ఆసక్తిని పెంపొందించుకున్నారు ఆయన. తొమ్మిదేళ్లుగా ఎదురుచూస్తూ తన కలను నెరవేర్చుకుని దర్శకుడిగా పరిచయం కాబోతున్నందుకు ఆనందంగా ఉందని విక్రాంత్ రుద్ర పేర్కొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ



*తిరుమలగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త*

నాగారం మండలంలోని మామిడి పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, గేమ్స్ కిట్స్, కన్సల్టేషన్ బహుమతులు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాగారం సీఐ నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ మరియు వైష్ణవిక విహారి గౌడ్ అభినవ సర్దార్ పుట్టిన రోజు సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది. దాత లయన్ రామచంద్రన్ గౌడ్ మనుమరాలు పేరు వైష్ణవిక విహారి గౌడ్ జ్ఞాపకార్థం ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు క్లాస్ వరకు క్లాస్ 1కు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ఇచ్చారు గేమ్స్ కిట్స్ (వాలీబాల్ , క్రికెట్) మరియు కన్సల్టేషన బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ కార్యదర్శి రమేష్ సుందర్ గిరి గౌడ్ ఇమ్మడి వెంకటేశ్వర్లు మంద పద్మా రెడ్డి అయిత శ్రీనివాస్ నాయన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టెక్నాలజీ భారత ప్రజలకు అందించిన ఘనత రాజీవ్ గాంధీదే

*తుంగతుర్తి. ఆగస్టు 20. ప్రభాత వాభ్తారత*

భావితరాల టెక్నాలజీ కోసం టెలికమ్యూనికేషన్ అందించిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ది అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు బుధవారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపించేసి మాట్లాడుతూ భారతదేశంలో మొదటగా కంప్యూటర్ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దేనని అన్నారు.నాడు గ్రామ గ్రామాన టెలిఫోన్ సౌకర్యం కల్పించిన ఘనత రాజీవ్ గాంధీని అన్నారు. నేడు 4బి,5బి టెక్నాలజీ వాడుతున్నామంటే అది రాజీవ్ గాంధీ కృషి వలననే అన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాలలను నిర్మించారని అన్నారు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించా రనిఅన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉంటూ 40 సంవత్సరాలకే ప్రధానమంత్రి అయ్యాడని అన్నారు. మిలిటరీ ప్రపంచ దేశాలకు దీటుగా శక్తివంతంగా తయారు చేశారని అన్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఎలగందుల సంజీవ.సోషల్ మీడియా కోఆర్డినేటరకొండ రాజు ,కలకోట్ల మల్లేష్ ,ఆకారం ముత్తిలింగం ,మిరియాల శీను ,దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేటు ఆసుపత్రులను నిర్వహించకూడదు

*తుంగతుర్తి. ఆగస్టు 20. ప్రభాత వార్త..*

అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఆసుపత్రిని తనిఖీ చేసి మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యుడు బండి శ్రీనివాస్ ఆపరేషన్ కోసం వాడుతున్న యాంటీబయాటిక్ మందులను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. హాస్పిటల్ లోని వార్డు గదులను మెడికల్ షాప్ ను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అతని గదిలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ డాక్టర్ల స్టాంప్స్ లు కన్సల్టెన్సీల డాక్టర్ల పేరుతో గల ఐడి కార్డ్స్ లను. లెటర్ ప్యాడ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు నిబంధనలు అతిక్రమించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు. మృతురాలిమృతి కి కారకుడైన వారిపై పోలీసు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు .ఆయన వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ. డాక్టర్ నజియా. డాక్టర్ జి చంద్రశేఖర్. రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కల ఇందిరమ్మ రాజ్యం తోనే సహకారం

*నూతనకల్.. ఆగస్ట్ 20 ప్రభాతవార్త..*

కల ఇందిర మ్మ రాజంతోనే సహకారం అవుతుందని పి ఎస్ సి హెచ్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందర సామెల్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి బొడ్డుపల్లి అంజయ్య చురుకండి చంద్రారెడ్డి బండపల్లి సాగర్ రాజ బహుదూర్ రెడ్డి సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాల్వాయి నాగరాజు నెల్లూరు మహేష్ ఉప్పల గణేష్ దేవరకొండ సాయి జలంధర్ వీరమల్ల శీను తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాల పరిశీలన.

*.మోతె ఆగస్టు 21 ప్రభాత వార్త.*

.మండలంలోని పలు గ్రామాల్లో వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని పరిశీలించడానికి మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి బుధవారం గ్రామాల వారీగా పంట పొలాలను సందర్శించారు.రైతులతో మాట్లాడిన ఆయన, పంటలకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇక వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి, నష్టాలపై పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.



# గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ



*పెన్ పహాడ్, ఆగస్ట్ 20( ప్రభాత వార్త)*

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్థికేశయ్య , దొంగరి సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని నేడు పేదలకు ఇస్తున్న ఉచిత సన్న బియ్యం పేద ప్రజలకు వరంగా మారిందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా అందరు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగరి వెంకటేశ్వర్లు, బిట్టు కోటేశ్వరరావు, నవీన్, జూకూరి గాంధీ, సురభి నాగరాజు, లక్షీ ్మనారాయణ, లక్ష ్మయ్య, మల్లెపల్లి వీరభద్రం, కిరణ్, సునీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీలకు పోలీసుల అవగాహన సదస్సు

*నూతనకల్.. ఆగస్టు 20 ప్రభాతవార్త.*



.గణేష్ ఉత్సవాన్ని శాంతియుతంగా, సమగ్రమైన భద్రతా ఏర్పాట్లతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ముందుగానే చర్యలు తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని కమిటీ సభ్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి బండపల్లి సాగర్ కమిటీ సభ్యులు పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆగస్టు 20 ప్రభాతవార్త తిప్పర్తి
నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యాన్ని శుభ్రపరచేందుకుగాను జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు,పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం శుభ్రపరిచే ఆటోమేటిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవిని ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటువేసిన ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రం పనితీరును పరిశీలించారు. వానకాలం సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తో పాటు, మార్కెట్ యార్డులకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందున ఈ సీజన్ లో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు, పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు చేసేందుకుగాను ధాన్యం శుభ్రపరచే ఆటోమేటిక్ యంత్రాలు బాగా ఉపయోగపడుతున్నందున జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సౌకర్యాలు ఉన్న పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకుగాను తక్షణమే ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం శుభ్రపరిచే ఆటోమేటిక్ యంత్రం పనితీరును పరిశీలిస్తూ మూడు గంటల వరకు పనిచేస్తే ఖర్చయ్యే విద్యుత్తు, అలాగే సగం దినం, రోజు మొత్తం



పని చేస్తే ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందో వివరాలు సమర్పించాలని కోరారు. సాధ్యమైనంతవరకు ఈ సీజన్ నుండే జిల్లా వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియాపై మాట్లాడుతూ యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని ఎవరు ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేసుకోవద్దని, ముఖ్యంగా పెద్ద రైతులు యూరియా విషయంలో సహకరించాలని, అందరికీ యూరియా అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా నిల్వలను నియంత్రిస్తూ అవసరమైన రైతులకు అవసరమున్నంత మేర పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఈ విషయంలో పూర్తిగా రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అదే సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పెద్ద రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సహకరించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, డీఆర్డిఒ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, చింతకుంట్ల రవీందర్ రెడ్డి. ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## యాదగిరిగుట్ట ఆలయానికి మూడు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్లు పొందిన దేవస్థానం

యాదగిరిగుట్ట ఆగస్టు 20 ప్రభాతవార్త
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయా నికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది భక్తులశ్రేయస్సు,పర్యావరణ పరిరక్షణ, పారదర్శకమైన పరిపాలనకు మూడు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్లు ఇస్తున్నట్టు హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం యాదగిరిగుట్ట ఆలయ అధికారులకుసమాచారమిచ్చింది.దేవాలయానికి సంబంధించి పరిపాలన, నిర్వహణ,సౌకర్యాల కల్పనకు ఐఎస్వో 9001,ఆలయంలో పొదుపు,ఇంధన నిర్వహణ సామర్థ్యం పెంచేందుకు చేపట్టే చర్యలకు ఐఎస్వో 50001, ప్రసాదాలు,అన్నదానంలో పరిశుభ్రత, భద్రత ప్రమాణాలకు ఐఎస్ఓ 22000సర్టిఫికెట్లను ఇస్తున్నట్టు పేర్కొంది. పారదర్శకమైన పాలనకు కట్టుబడి ఉండటం పట్ల సంస్థ సంతృప్తి వ్యక్తం చేసింది. రిటైర్డ్ న్యాయమూర్తి సుందరామయ్య సమక్షంలో హైమ్ ఇంటర్నేషన్ సర్టిఫికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య సర్టిఫికెట్లను జారీ చేశారు.

## ఏసీబీ వలలో అటవీ శాఖ అధికారి

కోదాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త:
ఒక రైతు నుండి లంచం తీసుకుంటూ అటవీ శాఖ అధికారి ఏసీబీకి చిక్కిన సంఘటన పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారి జగదీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న అనంతుల వెంకన్న ఒక చెట్ల వ్యాపారి నుండి రూ 20,000 లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టణానికి చెందిన హరి నాయక్ అనే చెట్ల వ్యాపారి చెట్లను కొనుగోలు చేసి అటవీ శాఖకు చెల్లించవలసిన చలానాలను చెల్లిస్తాం అనగా, వెంకన్న చలానాలు చెల్లించవలసిన అవసరం లేదని తనకు 50 వేలు ఇస్తే అనధికారికంగా అనుమతులు ఇస్తానని అన్నట్లు తెలిపారు. దీంతో హరినాయక్ ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చి, బుధవారం పట్టణంలోని బైపాస్ రోడ్ లో వెంకన్నకు నగదు అందిస్తుండగా తమ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. బీట్ అధికారి ద్విచక్ర వాహనంలోని ట్యాంకు కవర్లో



నుండి లంచంగా తీసుకున్న మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితుడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు. పరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఎవరైనా లంచం అడిగినా, తీసుకుంటున్నట్లు సమాచారం ఉన్నట్లయితే ఏసీబీ అధికారులకు తెలియజేయాలని, తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:
గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం నడిగూడెం పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రహదారులపై మండపాలు ఏర్పాటు చేయవద్దని, డీజే లకు అనుమతి లేదన్నారు. విద్యుత్ సౌకర్యానికి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్సవాల నిర్వాహకులను హెచ్చరించారు. సమావేశంలో తహసిల్దార్ సరిత,యస్ఐ జి అజయ్ కుమార్, లైన్ మెన్ కాసాని శ్రీను, పోలీస్ సిబ్బంది,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలి

### హౌసింగ్ శాఖ జిల్లా పిడి అజయ్ సింగ్

రాజపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో మరింత వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి ఎల్. విజయ్ సింగ్ తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఏఈ కోటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లకు తగు సూచనలు ఇచ్చారు. బిల్లు మంజూరి కోసం ప్రతి బుధవారం వరకు తీసిన ఫోటోల లబ్ధిదారులకు సోమవారం రోజు డబ్బులు మంజూరి అవుతాయని అన్నారు. కొన్ని టెక్నికల్ కారణాలవల్ల లబ్ధిదారులకు జాప్యం జరుగుతుందని, వాటిని సరిచేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల హౌసింగ్ అధికారి, మండల పరిషత్ కార్యాలయం కు వెళ్లాలని పీడీ చెప్పారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 9398 ఇండ్లు మంజూరు కాగా 1749 మొదలు కాలేదని, 7649 ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ జరిగినట్లు, బేస్మెంట్ వరకు 4405 ఇండ్లు నిర్మాణం జరిగాయని, రూఫ్ వరకు 512 ఇండ్లు, స్లాబ్ లెవెల్ వరకు 172 ఇండ్లు నిర్మాణంలో ఉండగా ఏడు గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. రాజపేట మండలంలో 471 ఇండ్లు మంజూరు కాగా 53 ఇండ్లు మొదలు కాలేదని 418 ఇండ్లు మార్కింగ్ జరిగాయని 244 ఇండ్లకు బేస్మెంట్ వరకు బిల్లు వచ్చిందని 22 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు బిల్లులు మంజూరి అయ్యాయని, 7 ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు రాగా, ఒక ఇల్లు నిర్మాణం పూర్తి అయిందని పిడి వివరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

మోటకొండూర్ ఆగస్టు 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణంలో జాప్యం చేయొద్దని ఎప్పటి కప్పుడు అధికారులు ఇళ్ల నిర్మాణం పనులు పర్యవేక్షి ంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమం తరావు అధికారులు ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చెసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని బిల్లులు పొందాలని లబ్ధిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్ ,ఎంపీడీవో ఇందిరా, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ,హౌసింగ్ ఏ ఈ రవిచంద్ర ,ఫీల్డ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆలయానికి మూడు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్లు

**యాదగిరిగుట్ట ఆగస్టు 20 ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి దేవాలయానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది భక్తుల(శ్రేయస్సు,పర్యావరణ పరిరక్షణ, పారదర్శకమైన పరిపాలనకు మూడు ఐ ఎస్ వో సర్టిఫికెట్లు ఇస్తున్నట్టు హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రకటించింది.ఈ మేరకు సోమవారం యాదగిరి గుట్ట ఆలయ అధికారులకు సమాచారమిచ్చింది. దేవాలయానికి సంబంధించి పరిపాలన,



నిర్వహణ,సౌకర్యాల కల్పనకు ఐఎస్వో 9001, ఆలయంలో పొదుపు, ఇంధన నిర్వహణ సామర్థ్యం పెంచేందుకు చేపట్టే చర్యలకు ఐఎస్వో 50001, ప్రసాదాలు,అన్నదానంలో పరిశుభ్రత, భద్రత ప్రమాణాలకు ఐఎస్వో 22000 సర్టిఫికెట్లను ఇస్తున్నట్టు పేర్కొంది. పారదర్శకమైన పాలనకు కట్టుబడి ఉండటం పట్ల సంస్థ సంతృప్తి వ్యక్తం చేసింది. రిటైర్డ్ న్యాయమూర్తి సుం దరరామయ్య సమక్షంలో హైమ్ ఇంటర్నేషన్ సర్టిఫికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య సర్టిఫికెట్లను జారీ చేశారు.

## కోదాడ వాసికి ఉస్మానియా డాక్టరేట్

**కోదాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన చింతలపాటి శ్రీరాములు నాగమణి కుమార్తె,డాక్టర్ నాగేంద్రం సతీమణి చింతలపాటి మమత ఉస్మానియా యూనివర్సిటీలో బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో "కోవిడ్ మహమ్మారికి ముందు మరియు తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల, వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం"అనే అంశంపై ప్రొఫెసర్ వి.శేఖర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. బుధవారం ఉస్మానియా యూనివ ర్సిటీలో జరిగిన 84 వ స్నాతకోత్స వం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొగులారం చేతుల మీదుగా ఆమె పి హెచ్డి పట్టా స్వీకరించారు.ఈసందర్భంగా డా.మమతకు గ్రామ స్తులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మహా ధర్నా పోస్టర్లు ఆవిష్కరణ

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



సిపిఎస్ రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరప తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారము మండలంలోని తెల్లబెల్లి, కాగిత రామచంద్రపురం ఉన్నత పాఠశాలల్లో, కరివిరాల మోడల్ స్కూల్ లో వాల్ పోస్టర్లను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. పి ఆర్ టి యు మహాధర్నా వాల్పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరము నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేసి తీరాలన్నారు. ఉద్యోగులంతా సెలవు పెట్టి నల్ల దుస్తులు ధరించి మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు నాగేశ్వరరావు, మీసాల కోటయ్య, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు కొల్లు నాగేశ్వరరావు, కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలి

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

**మునగాల,ఆగస్టు 20, ప్రభాతవార్త :**



అకాల వర్షాల కారణంగా దెబ్బతిని నష్టపోయిన వరి, పత్తి పంటల రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి. శ్రీరాములు కోరారు. బుధవారం సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను నియమించి పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.వ్యవసాయానికి యూరియా సమస్యను సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నదని అన్నారు. అధికారులు ఒకపక్క యూరియాకు ఎలాంటి కొరత లేదని అని ప్రకటిస్తున్నా మరో పక్క రైతులు యూరియా కొరకు ధర్నా చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సరియైన సమయంలో అందించకపోతే రైతులు నష్టపోతారన్నారు.కేంద్ర ప్రభుత్వ ఈ వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెప్పి, కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే భాగంగా వ్యవహరిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం సరియైన మార్గంలో వ్యవహరిస్తూ రైతు సంఘాన్ని అఖిలపక్షాల కమిటీలను సమావేశపరిచి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల మీద సమీకరించి రైతులకు కావాల్సిన యూరియా ఎరువుల సమస్యలు పరిష్కరించాలని కోరినారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, చందా చంద్రయ్య, మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ఎం వెంకటాద్రి, జి వినోద్, ఎస్ నాగరాజు, కిన్నెర ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి

**కోదాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావులు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని, రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, సిహెచ్ శ్రీనివాసరావు, ధన మూర్తి,పాలూరి సత్యనారాయణ,దేగ శ్రీధర్, పంది తిరపయ్య, సైదా నాయక్, శ్రీనివాస్ యాదవ్, కాంపాటి శ్రీను, పిడత శ్రీను, నెమ్మది దేవమణి, కాంపాటి పుల్లయ్య,కొండల రెడ్డి, వీరారెడ్డి, బాల్ రెడ్డి, సూర్యనారాయణ, బాగ్దాద్, బాజన్, వెంకటేశ్వర్లు, బాబా,ముస్తఫా, దావల్,రజనీకాంత్, లైటింగ్ ప్రసాద్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



భారీ వర్షాల తో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సిపిఎం మండల కమిటీ సమావేశం బెల్లంకొండ హనుమయ్య అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రోడ్లు, రహదారులు, వంతెనలు వెంటనే నిర్మించాలని అన్నారు.యుద్ధ ప్రాతిపదికన వరద సహాయక చర్యలు అధికారులు చేపట్టాలన్నారు.ప్రజా సమస్యలపై సర్వేలు సెప్టెంబర్ 1 నుండి 15 వరకు గ్రామాలలో నిర్వహిస్తామని అనంతరం తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వర్షాల మూలంగా చెరువులు అలుగు పోసి వరి పంట పొలాలు వేలాది ఎకరాలలో నీట మునిగాయని ఎకరానికి 40 వేల రూపాయల నష్టపరి హారం ఇవ్వాలని అన్నారు. వర్షాల మూలంగా ఎన్నో గృహాలు నేలమట్టం అయ్యాయని వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామాలలో రోడ్లు, వంతెనలు, రహదారులు వర్షానికి కొట్టుకుపోయాయని ప్రభుత్వం తక్షణమే రోడ్లకు మరమ్మత్తులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్కె లతి బాబు, రేఖ తిరపయ్య, మల్లెల ఎంకన్న, పి హనీఫ్, ఎస్కె సైదా హుస్సేన్, కేశ గాని భద్రయ్య, సంపత్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై యాంత్రీకరణపరికరాలు

**ఆలేరు,ఆగస్టు20,ప్రభాతవార్త:**

వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ పథకంలో భాగంగా రైతులకు రైతుపై యాంత్రీకరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. సాగులో రైతుకు సహాయంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు షెడ్యూల్ కులాల, షెడ్యూలు తెగల మహిళా ,రైతులకు 50 శాతం రాయితీతో యాంత్రీకరణ పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మండలానికి కేటాయించిన సబ్సిడీ పరికరాలు పవర్ న్యాప్ సాక్ స్ప్రేయర్:12,.బ్యాటరీ/ మ్యానువల్లి, ఆపరేటెడ్ స్ప్రేయర్: 75, రోటవేటర్: 3, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్:1, డిస్క్ హేరో/ కల్టివేటర్ ఎంబి ప్లవ్ /కేజ్: 4, పవర్ వీడర్: 1,బ్రష్ కట్టర్: 1, స్ట్రాబెలర్: 1,పవర్ టిల్లర్:1, ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు ,ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ లు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను జత చేసి 25 వ తేదీ వరకు ఆలేరు మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## వార్త వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

**కోదాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



జాతీయ దినపత్రిక "వార్త" దినపత్రిక 29 వార్షికోత్సవ సంచికను బుధవారం పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా వార్తాపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేసిందన్నారు. వార్త దినపత్రిక ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి పత్రికా ప్రపంచంలో మేటి పత్రికగా ఎదగాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి వార్త కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు ఒరుగంటి ప్రభాకర్, గరినే శ్రీధర్, నూనె నాగన్న, పేరూరి అశోక్, కుక్కడపు బాబు ,రాయపూడి వెంకటనారాయణ, ఒరుగంటి పురుషోత్తం, గాదంశెట్టి శ్రీనివాసరావు, దివ్వెల రామారావు, బండారు శ్రీనివాసరావు, వంగవీటి నాగరాజు, హనుమంతరావు,యువజన సంఘం నాయకులు ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, బెలిదే భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**నడిగూడెం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం నడిగూడెం పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రహదారులపై మండపాలు ఏర్పాటు చేయవద్దని,డీజే లకు అనుమతి లేదన్నారు. విద్యుత్ సౌకర్యానికి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్స వాల నిర్వాహకులను హెచ్చరించారు. సమావేశంలో తహసిల్దార్ సరిత,యస్ఐ జి అజయ్ కుమార్, లైన్ మెన్ కాసాని శ్రీను, పోలీస్ సిబ్బంది,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలి

**హౌసింగ్ శాఖ జిల్లా పిడి అజయ్ సింగ్**

**రాజాపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో మరింత వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి ఎల్. విజయ్ సింగ్ తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఏఈ కోటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లకు తగు సూచనలు ఇచ్చారు. బిల్లు మంజూరి కోసం ప్రతి బుధవారం వరకు తీసిన ఫోటోల లబ్ధిదారులకు సోమవారం రోజు డబ్బులు మంజూరి అవుతాయని అన్నారు. కొన్ని టెక్నికల్ కారణాలవల్ల లబ్ధిదారులకు జాప్యం జరుగుతుందని, వాటిని సరిచేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల హౌసింగ్ అధికారి, మండల పరిషత్ కార్యాలయం కు వెళ్లాలని పీడి చెప్పారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 9398 ఇండ్లు మంజూరు కాగా 1749 మొదలు కాలేదని, 7649 ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ జరిగినట్టు, బేస్మెంట్ వరకు 4405 ఇండ్లు నిర్మాణం జరిగాయని, రూఫ్ వరకు 512 ఇండ్లు, స్లాబ్ లెవెల్ వరకు 172 ఇండ్లు నిర్మాణంలో ఉండగా ఏడు గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. రాజపేట మండలంలో 471 ఇండ్లు మంజూరు కాగా



53 ఇండ్లు మొదలు కాలేదని 418 ఇండ్లు మార్కింగ్ జరిగాయని 244 ఇండ్లకు బేస్మెంట్ వరకు బిల్లు వచ్చిందని 22 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు బిల్లులు మంజూరి అయ్యాయని, 7 ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు రాగా, ఒక ఇల్లు నిర్మాణం పూర్తి అయిందని పిడి వివరించారు.

## గురుకులంలో వైద్య పరీక్షలు చేసి డైనింగ్ హాల్ తనిఖీ చేసిన వైద్య బృందం

**రాజాపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



రాజపేట లోని తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల,కళాశాల లో బుధవారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యర్యంలో బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 62 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు తగు సూచనలు సలహాలు అందజేసి మందులు ఇచ్చారు. ముసుర్ల వల్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను డాక్టర్ ప్రవీణ్ చెప్పారు. హాస్టల్ లో వంట గదిని, వండిన ఆహారాన్ని , వంట సామగ్రి తనిఖీ చేసారు.విద్యార్థులతో ఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ చందన, హెల్త్ సూపర్ వైజర్ ప్రేమలత , ఏ ఎన్ ఎం అనిత, ఆశలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



***- గరిడేపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త :***

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, తక్షణం ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కే. యాకుబ్ డిమాండ్ చేశారు. బుధవారం అప్పన్నపేట గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు జరగకపోవడంతో గ్రామాల్లో పాలన గాడి తప్పిందని, ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు మరింతగా పెరిగాయని విమర్శించారు. కేంద్రం నుంచి రావలసిన నిధులు రాక గ్రామపంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయని, నిధుల లేమితో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడంతో అంటువ్యాధులు విస్తరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 55 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ తీర్మానం చేసినా, గవర్నర్ మరియు రాష్ట్రపతి ఆమోదం తెలపలేదని అన్నారు. దీనిపై బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 21 నుండి 31 వరకు గ్రామాల్లో సర్వేలు, సెప్టెంబర్ 1 నుండి 10 వరకు పంచాయతీ, మండల కార్యాలయాల ముందు ధర్నాలు, సెప్టెంబర్ 22న కలెక్టరేట్ ముట్టడి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే. నాగుల్, జానీ, కమలమ్మ, అలీ, వాసు, నర్సయ్య, ఈమాంబీ, సైదులు, పావని, సైదాబి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టు, ఐడి కార్డులను బహుకరించిన ఉపాధ్యాయురాలు

**తుర్కపల్లి, ఆగస్టు 20 ప్రభాత వార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మీనాదేవి విద్యార్థులకు టై బెల్టులు, ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏఏపిసి చైర్మన్ ఆకుల విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పై బెల్టులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ, రాధిక, మీనా, రమేష్, రజియా బేగం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంది 81వ జయంతి వేడుకలు



**మోటకొండూర్ ,ఆగస్టు 20 ,ప్రభాతవార్త :**

భారత మాజీ ప్రదాని రాజీవ్ గాంది 81వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంది చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పంచారు. అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

***మర్రిగూడ,20ఆగష్టు,ప్రభాతవార్త:***

మండల పరిధి లోని ఆయా గ్రామాలలో వినాయకమండపాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.నవరాత్రి ఉత్సవాలు ప్రమాదాలు జరుగకుండా, జాగ్రత్తలు తీసుకుంటూ ప్రశాంత వాతావరణంలో,ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా నిర్వహించుకోవాలని తెలిపారు.గణేష్ మండపాలవద్ద నిర్వాహకులు నిఘా పెట్టుకోవాలని,ఆ బాధ్యత నిర్వాహకులదేనని,డిజెలకు అనుమతి లేదని తెలిపారు.ఘర్షణవాతావరణాన్ని ప్రేరేపించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.భక్తి శ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు.కరెంట్ కనెక్షన్ లోపాలు,అగ్నిప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని, అర్ధరాత్రులు హంగామా చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని,నిమజ్జనం చేసే ప్రాంతాలు, తరలించే వాహనాల వివరాలను పొందుపరచాలని అన్నారు.నిబంధనలు పాటించని నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**రాజాపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

ప్రశాంత వాతావరణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ కోరారు. పోలీస్ స్టేషన్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ నిర్వాహకులు, బాధ్యులు,ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. వినాయక మండపం వద్ద తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరిస్తూ నిమజ్జన సమయంలో ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇతర మతస్తులకు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఆటంకాలు చేయకుండా వినాయక నవరాత్రి ఉత్సవాల పండుగను ఆనందంగా సాంప్రదాయంగా జరుపుకోవాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల వినాయకుని ఏర్పాటు చేసే వివరాలను పోలీసులకు తెలపాలని సూచించారు.

## రాజపేటలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం

**రాజపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం బుధవారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం కూడలి వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ మాట్లాడారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనలో పాలుపంచుకోవాలన్నారు. రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, బల్ల గణేష్, నమిల కేదారి గౌడ్, మంగళ శ్రీను, రావుల హరిబాబు, కొకొండ సిద్ధులు, పుల్లంగారి పోచయ్య తదితరులున్నారు.

## దూది వెంకటాపురంలో ఇరుగదిండ్ల వెంకటేష్ సాయం

**రాజపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కొలనుపాక లాచ్చినరసయ్య కుటుంబానికి బుధవారం ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## వినాయక చవితి నేపథ్యంలో చెరువును పరిశీలించిన డిసిపి

**ఆలేరు ఆగస్టు 20 ప్రభాతవార్త:**



వినాయక చవితి నేపథ్యంలో ఆలేరు మండలంలోని గోధుమ కుంట చెరువును బుధవారం డిసిపి అక్షయన్స్ యాదవ్ పరిశీలించారు. రాబోవు రోజుల్లో వినాయక చవితి అనంతరం వినాయక నిమజ్జనానికి ఉపయోగించే చెరువును సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి దిగ్భంధనం విజయవంతం చేయండి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 20



ఈ నెల 22న ఉదయం 11 గంటలకు భారతీయ జనతా పార్టీ నార్కట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రహదారి విస్తరణ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టన్ను రోడ్డు దిగ్భంధనం కార్యక్రమంలో పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ నార్కెట్పల్లి పట్టణంలోని రెడ్డియా ఫ్యాక్టరీ నుంచి కామినేని జంక్షన్ వరకు గత శాసనసభ ఎన్నికలకు ముందు చేపట్టిన రహదారి విస్తరణ పనులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తికాకపోవడం శోచ నీయమని, దీనివలన పట్టణ ప్రజలు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు రోడ్డు నుంచి వచ్చే దుమ్ము ధూళితో శ్వాసకోశ సమస్యలకు గురవుతున్నారు రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిర్మించడం వలన ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఈ మధ్య జరిగిన ప్రమాదాల్లో పలువురు మరణించారని అన్నారు.అంతేకాకుండా నల్గొండ చౌరస్తా వద్ద చిన్నపాటి వర్షానికి చెరువుని తలపించే విధంగా నీళ్ల నిలువడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులు కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశానే.గతనెల మూడవ తారీకున నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను బిజెపి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం ఇవ్వగా,జులై 6వ తేదీ నుంచి రహదారి విస్తరణ పనులు చేపడతామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ,కూడా రోడ్డు విస్తరణ పనులు చేపట్టక పోవటంతో ఈ నెల 8వ తెదీన స్థానిక ఎంపిడిఓను కలసి రహదారి విస్తరణ పనులు చేపట్టాలని వినతి పత్రం ఇచ్చారు.అయినా కానీ రోజులు గడుస్తున్నా నేటికి రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికి కూడా రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవటంతో ఈ నెల 22వ తేది శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు రహదారిని దిగ్భంధించాటానికి పిలుపు నిస్తున్నాము కావున ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకున్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న ఇంజనీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులకు అభినందనలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 20



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ విభాగం సహాయ ఆచార్యులు డా॥ డి.సంధ్యారాణి, డా॥యం జయంతి ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు."ఫ్రేమ్ వర్క్ ఫర్ డిసీస్ డిటెక్షన్ యూజింగ్ కన్వర్షన్ న్యూరల్ నెట్వర్క్ బేస్డ్ క్లాసిఫికేషన్ ఇన్ టొమాటో లీవ్స్ "అంశంపై పరిశోధనకు డా॥డి.సంధ్యారాణి, "ఎఫిషియన్ట్ క్లస్టర్ షెడ్యూలింగ్ విత్ అపాచీ స్పార్క్ ఎన్విరాన్మెంట్ ఆన్ గూగుల్ క్లౌడ్ " అంశంపై పరిశోధనకు గాను డా ॥ఎం.జయంతి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అభినందనలు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు డా॥ రామచంద్రుడు, ఫిజిక్స్ అధ్యాపకురాలు డా॥శాంతి కుమారి, భూగర్భ శాస్త్ర అధ్యాపకులు డా॥సుధాకర్ సైతం ఈ స్నాతకోత్సవంలో పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ పరిశోధన నిరంతర ప్రక్రియగా కొనసాగాలని సూచించారు.

## నర్రా ప్రవీణ్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 20



ప్రభుత్వ తెలుగు ఉపన్యాసకులు, రచయిత నర్రా ప్రవీణ్ రెడ్డికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ఎం.కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసారు.తెలుగు శాఖలో ప్రవీణ్ సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్‌ను అందజేశారు. జే ఆర్ ఎఫ్ సాధించి అనతి కాలంలోనే అంచెలంచెలుగా ఎదుగుతూ తెలంగాణలో యువ రచయితగా,ఉత్తమ పరిశోధకుడిగా ప్రవీణ్ ఎదిగాడని పద్మశ్రీ డా.కూరెళ్ళ విఠలాచార్య,తెలంగాణ సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥నందిని సిధారెడ్డిలు ప్రశంసించారు. ప్రపంచం గర్వించదగ్గ విశ్వవిద్యాలయమైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డా॥ఎస్.రఘు పర్యవేక్షణలో పీ హెచ్ డీ డిగ్రీ పొందడం అభినంద నీయమని తెలంగాణ సాహితీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, మహమ్మద్ హసేనా, ఏభూషి నరసింహ అన్నారు.ఈ సందర్భంగా కొండకింది అంజిరెడ్డి, ప్రొ॥మేడి శ్రీనివాస్, నర్రా శేఖర్ రెడ్డి, నీలం సంపత్, బోడ శంకర్, రాధారపు బిక్షపతి, బండారు శంకర్, బూరుగు గోపి, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు, తదితర జిల్లా విద్యావేత్తలు, సాహితీకారులు నర్రాను అభినందించారు.

## బోనాల ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 20



పట్టణ కేంద్రంలో నాయీబ్రాహ్మణుల శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు పండుగలో నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నార్కట్ పల్లి పట్టణ ప్రజలకు ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమెకు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## జాతీయ రహదారిపైకి మట్టి

చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :




మండలంలో జాతీయ రహదారి వెంట దాబాల వద్ద రహదారి పైకి మట్టి రావడంతో తరచూ ప్రమా దాలు జరుగు తున్నాయి. భోజనాల కోసం చోదకులు భారీ వాహనాలను నిలిపి తిరిగి రహదారిపైకి వచ్చే క్రమంలో మట్టి పడుతోంది. ద్విచక్ర వాహనదారులు వేగంగా వెళ్తున్నప్పుడు ఈ ప్రాంతాల్లో జారి కింద పడు తున్న సంఘటనలున్నాయి. సంబంధిత రహదారి నిర్మాణ సంస్థ అధికారులు ధాబాల వద్ద రహదారిపై ఉన్న మట్టిని తొలగించడంతో పాటు మట్టి పడకుండా నిర్వాహకులు చర్యలు తీసుకునేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 20



నీట్ పిజి ఎంట్రెన్స్ పరీక్షలో చెరువుగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ,దేవస్థానం మాజీ చైర్మన్ రేగట్టే సుమలత రాజశేఖర్ రెడ్డిల కూతురు రేగట్టే భవన రెడ్డి మెడికల్ ఆల్ ఇండియాలో 1074 ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ మునుముందు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## యువకుల సహాయంతో రోడ్డు మరమ్మత్తులు

సామాజిక బాధ్యతగా అందరికీ ఆదర్శంగా నిలిచిన యువత



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 20** మండలంలోని నక్కలపల్లి తొండల్‌వాయి గ్రామాల మధ్యన ఉన్న బిటి రోడ్డుకు కల్వర్టు నిర్మించక పోవడం వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు ఎక్కువగా రావడంతో రోడ్డు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. అది కారులు గానీ ఎవరూ పట్టించుకోకపోవడంతో సామాజిక బాధ్యతగా నక్కలపల్లి గ్రామానికి చెందిన యువకుల సహాయంతో తాటిమొద్దులు రాళ్ళతో గండిని కూడిపారు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి బాష పాక రవికుమార్, చిల్ల బిక్షం, శ్రీపతి చరణ్, చిలుకూరి బన్ని భాష పాక గణేష్, డెంకల శివగణేశ్‌లు.ఎక్కడిక్కడే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

## డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సహాయం

కట్టంగూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త,



మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన గండమళ్ల మధు గత ఏడాది మృతి చెందడంతో బుధవారం పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు రూ.10 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మధు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టివిఎన్.యస్. వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్, ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల ఇంచార్జ్ కారుపాటి అంబెడ్కర్, మాజీ డైరెక్టర్ బాకి వెంకన్న, గిరిగాని యాదగిరి, నాగరాజు, నరేష్, సురేష్, మహేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.